నవతెలంగాణ
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
శుక్రవారం | సెప్టెంబర్ 08 2023 | www.navatelangana.com

మంజీరా నీరు వృథా



నవతెలంగాణ పుల్కల్: పుల్కల్ ఉమ్మడి మండల పరిధిలోని తాడ్దాన్ పల్లి స్మశాన వాటిక వద్ద మిషన్ భగీరథ పైపులు లీకేజై అట్టి నీరు వృధాగా పోతున్నాయి ఇప్పటికే పలు గ్రామాలలో మంచినీటి సౌకర్యం లేక పలు గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న వారి సమస్యలు పరిష్కరించడంలో మిషన్ భగీరథ అధికారులు పూర్తిగా విఫలం అయ్యారు ఇట్టి విషయాన్ని పలుమార్లు ఆ శాఖ అధికారులకు విన్నవించిన ఏమాత్రం స్పందించకపోవడం ఎంతవరకు సమంజసమని పలు గ్రామాల ప్రజలు వాపోతున్నారు ఇలా రోడ్లపై లీకేజీల ద్వారా వేల లీటర్ల నీరు వృధాగా పోతున్న దానిని అరికట్టవలసిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం ఎంతవరకు సమంజసం అని పలు గ్రామాల ప్రజలు వాపోతున్నారు రహదారి పక్కకే మిషన్ భగీరథ నీరు వృధాగా పోతున్న అటు నుంచి పుల్కల్ మండలానికి వచ్చే అధికారులు ఏ ఒక్కరు స్పందించకపోవడం దురదృష్టకరమని పలువురు వాపోతున్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అన్ని గ్రామాలలో మిషన్ భగీరథ నీ టిని అందించాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు అలాగే వృధాగా పోతున్న మిషన్ భగీరథ నీటిని వెంటనే అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

పరవళ్లు తొక్కుతున్న సింగూరు ప్రాజెక్టు



- ఇన్ఫ్లో 2519 క్యూసెక్కులు
- అవుట్ ఫ్లో 1559 క్యూసెక్కులు

నవతెలంగాణ పుల్కల్

పుల్కల్ మండల పరిధిలోని సింగూరు ప్రాజెక్టులోకి గత ఐదు రోజుల కురుస్తున్న భారీ వర్షాలకు ప్రాజెక్టు ఎక్కువ భాగం నుండి అధిక మొత్తంలో నీరు రావడంతో ప్రాజెక్టు పరవళ్ళు తొక్కుతుంది. ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం 29. 917 టీఎంసీలు కాగా ప్రస్తుతం ప్రాజెక్టులో 28. 224 టిఎంసిల నీరు వచ్చి చేరింది. దీంతో ప్రాజెక్టు అధికారులు అప్రమత్తమై ఎగువ ప్రాంతం నుండి వస్తున్న నీటిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ప్రాజెక్టు దిగువ భాగంలో ఉన్న విద్యుత్ ఉపకేంద్రం ద్వారా ఒక్క వెయ్యి 96 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. విద్యుత్ ఉత్పత్తి పెరిగిందని ప్రాజెక్టు అధికారులు తెలిపారు. ప్రాజెక్టులోకి భారీగా వరద నీరు వస్తుండడంతో ఎప్పుడైనా గేట్లను ఎత్తే అవకాశం ఉందని ప్రాజెక్టు అధికారులు తెలిపారు. మంజీరా పరీవాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. మత్స్యకారులు, పశులకాపరులు మాజీరా నది వైపు వెళ్లొద్దని హెచ్చరికలు జారీ చేశారు.

నేటినుంచి ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర ప్లీనరీ



- 8న విద్యార్థి ర్యాలీ, బహిరంగ సభ
- 9, 10న ప్రతినిధుల ప్లీనరీ సమావేశాలు
- ముఖ్య అతిథిగా అలిండియా అధ్యక్షులు వీపీ సాను హాజరు
- రాష్ట్ర వ్యాప్తంగా 350 మంది ప్రతినిధులు
- ముస్తాబైన సంగారెడ్డి పట్టణం
- ఎస్‌ఎఫ్‌ఐ తోరణాలు, జెండాలతో అలంకరణ

భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్‌ఎఫ్‌ఐ) రాష్ట్ర ప్లీనరీ సమావేశాలు శుక్రవారం నుంచి సంగారెడ్డి పట్టణంలో ప్రారంభం కానున్నాయి. మూడు రోజుల పాటు నిర్వహించే ప్లీనరీ సమావేశాలకు ఆహ్వాన సంఘం భారీ ఏర్పాట్లు చేసింది. ఈ నెల 8 నుంచి 10 వరకు నిర్వహించే ఈ సమావేశాలకు 33 జిల్లాల నుంచి ఎంపిక చేసిన ప్రతినిధులు, జాతీయ, రాష్ట్ర నాయకులు హాజరుకానున్నారు.

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

అధ్యయనం-పోరాటం అనే నినాదంతో స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం, సోషలిజం లక్ష్యాలతో 1970 ఏర్పడిన ఎస్‌ఎఫ్‌ఐ దేశ వ్యాప్తంగా విద్యార్థి ఉద్యమాలు నిర్వహిస్తోంది. విద్యా రంగంలో ఎదురవుతున్న సవాళ్లు, ప్రయివేటీకరణ, విద్యా హక్కు చట్టంలో లోపాలు, విద్యార్థులెదుర్కొంటున్న సమస్యలపై ఎస్‌ఎఫ్‌ఐ సమరశీల పోరాటాలు చేస్తోంది. రాష్ట్రంలోని 33 జిల్లాలతో పాటు ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా విద్యార్థుల పక్షాన నికరంగా పోరాడుతున్న సంఘాల్లో ఎస్‌ఎఫ్‌ఐకి ప్రత్యేక ఉంది. విద్యా రంగంతో పాటు సామాజిక, రాజకీయ, ఆర్థిక అంశాలకు సంబంధించిన సమస్యలపై కూడా ఎస్‌ఎఫ్‌ఐ పోరాటాలు చేస్తోంది.



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జరిగే పోరాటాలకు విద్యార్థి లోకాన్ని ప్రజా పోరాటాల్లో భాగస్వాముల్ని చేస్తోంది. శాస్త్రీయ విద్యా విధానం కోసం పోరాడుతోంది. దేశంలో మతోన్మాదం, కులోన్మాదం వంటి పెడధోరణుల్ని తిప్పి కొడుతూ దేశ సమైక్యత, సమగ్రతల కోసం పనిచేస్తుంది. ఈ క్రమంలోనే రాబోయే కాలంలో మరిన్ని పోరాటాలు నిర్వహించేందుకు భవిష్యత్ కర్తవ్యాల్ని రూపొందించు కునేందుకు నిర్వహించే రాష్ట్ర స్థాయి ప్లీనరీకి సంగారెడ్డి వేదిక కాబోతుంది.

నేడు విద్యార్థి ర్యాలీ, బహిరంగ సభ

ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర ప్లీనరీ సమావేశాల సందర్భంగా శుక్రవారం సంగారెడ్డి పట్టణంలో భారీ విద్యార్థి ర్యాలీ, బహిరంగ సభ నిర్వహించనున్నారు. ఎస్‌ఎఫ్‌ఐ సంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా వేలాది మంది విద్యార్థినీ విద్యార్థులు ఎస్‌ఎఫ్‌ఐ సభకు తరలిరానున్నారు. నలుమూలల నుంచి తరలివచ్చే విద్యార్థి లోకం స్థానిక పాత బస్టాండ్‌కు చేరుకుంటుంది.



అక్కడి నుంచి భారీ ర్యాలీగా బయలు దేరి కదం తొక్కనుంది. న్యూ బస్టాండ్ పక్కన కల్వకుంట్ల రోడ్డులో నిర్వహించే బహిరంగ సభాస్థలి వరకు ర్యాలీ కొనసాగనుంది. వేలాది మంది విద్యార్థులతో నిర్వహించే బహిరంగ సభలో ఎస్‌ఎఫ్‌ఐ జాతీయ అధ్యక్షులు వీపీ సాను, రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఆర్‌ఎల్ మూర్తి, తాళ్లపల్లి నాగరాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికొండ రవి, జిల్లా కార్యదర్శి నల్లవల్లి రమేష్‌తో పాటు మాజీ ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర, జిల్లా నాయకులు ప్రసంగించనున్నారు.

ప్లీనరీ సమావేశాలకు సంగారెడ్డి ముస్తాబు

ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర ప్లీనరీ సమావేశాలకు సంగారెడ్డి పట్టణం ముస్తాబైంది. తొలి రోజున జరిగే విద్యార్థి ర్యాలీ, బహిరంగ సభ, 9, 10 తేదీల్లో జరిగే ప్రతినిధుల ప్లీనరీ సమావేశాలకు భారీ ఎత్తున ఏర్పాట్లు చేశారు. రాష్ట్ర ప్లీనరీ సమావేశాలను సంగారెడ్డి పట్టణంలో జయప్రదం నిర్వహించేందుకు నెల రోజుల ముందే ఆహ్వాన సంఘం ఏర్పడింది. ఆ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలో భారీ ఏర్పాట్లు చేశారు. బహిరంగ సభాస్థలితో పాటు ప్రతినిధుల సభలు జరిగే హాల్ వద్ద ముస్తాబు చేశారు. పట్టణంలోని ప్రధాన రోడ్డు, కూడళ్లల్లో ఎస్‌ఎఫ్‌ఐ తోరణాలు, జెండాలు, ఫ్లెక్సీలతో అలంకరించారు. పోస్టర్లు, స్టికర్ల ద్వారా విస్తృతంగా ప్రచారం చేశారు. పట్టణంలో ఎక్కడ చూసినా ఎస్‌ఎఫ్‌ఐ జెండాలు, తోరణాలు రెపరెపలాడుతున్నాయి. అదే విధంగా జిల్లాలోని పటాన్‌చెరు, జహీరాబాద్, అందోల్, నారాయణఖేడ్ పట్టణాల్లోనూ ప్లీనరీ సమావేశాలకు





సంబంధించిన ప్రచార కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా వారం రోజుల పాటు విద్యా రంగ సమస్యలు, నూతన విద్యా హక్కు, విద్య, ఉపాధి వంటి ఆంశాలపై సెమినార్లు నిర్వహించారు. వేలాది మంది విద్యార్థినీ, విద్యార్థులు హాజరయ్యారు. విస్తృత ప్రచారంతో సభలకు సంబంధించిన ఏర్పాట్లు కూడా చేశారు. మూడు రోజులు పాటు జరిగే సమావేశాలకు రాష్ట్రంలోని 33 జిల్లాల నుంచి ఎంపిక చేసిన 350 మంది ప్రతినిధులు పాల్గొంటారు. వీరితో పాటు జాతీయ, రాష్ట్ర నాయకులు, మాజీ నాయకులు, ప్రజాసంఘాల నాయకులు హాజరుకానున్నారు. వీరి కోసం వసతులు, భోజన ఏర్పాట్లు చేశారు.

సెంట్ ఆంథోని కళాశాలలో ప్రతినిధుల సభలు

స్థానిక సెంట్ ఆంథోని డిగ్రీ కళాశాలలో ప్రతినిధుల ప్లీనరీ సమావేశాలు జరగనున్నాయి. ఈ నెల 9న ఉదయం ఎస్‌ఎఫ్‌ఐ జెండా ఆవిష్కరణతో ప్రతినిధుల ప్లీనరీ సమావేశాలు ప్రారంభమవుతాయి. ఈ సమావేశాల్లో ఆహ్వాన సంఘం చైర్మన్ సాలోమన్‌రెడ్డి, ఎమ్మెల్సీ నర్సిరెడ్డి, గౌరవ చైర్మన్ చుక్కరాములు స్వాగతోపన్యాయం ఇవ్వనున్నారు. అనంతరం ప్రతినిధుల సమావేశాలు జరుగుతాయి. రెండు రోజుల పాటు నిర్వహించే ఈ సమావేశాలు గత కార్యక్రమాల సమీక్ష, భవిష్యత్ కర్తవాల రూపకల్పనతో పాటు పలు తీర్మానాల ఆమోదించనున్నారు.

సమరశీల పోరాటాలు: తాటికొండ రవి, ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు

విద్యా రంగంలో ఎదురవుతున్న సమస్యపై రాబోయే కాలంలో సమరశీల పోరాటాలు నిర్వహించనున్నాం. ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర ప్లీనరీ సమావేశాల్లో అనేక అంశాల్ని చర్చిస్తాం. విద్యా హక్కు చట్టంలో ఉన్న లోపాలు, శాస్త్రీయ విద్యా విధానం, విద్యార్థులెదుర్కొంటున్న వివిధ రకాల సమస్యలు, స్కాలర్‌షిప్స్, ఫీజు రియంబర్స్‌మెంట్, మౌళిక సదుపాయాలు, విద్యార్థినీల భద్రత వంటి అంశాలను చర్చిస్తాం. వీటిపై



వలు తీర్మానాలు చేస్తాం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరించే విద్య ప్రయివేటీకరణను తిప్పికొట్టేదుకు పోరాటాలను ఉధృతం చేస్తాం. సంగారెడ్డిలో జరిగే ప్లీనరీ సమావేశాలు ఉద్యమ విస్తరణకు దోహద పడనుంది.



దళిత యువకులపై దాడి చేసిన వారిని శిక్షించాలి



నవతెలంగాణ-బెజ్జంకి

మేకను దొంగిలించారనే నేపంతో మందమర్రిలోని దళిత యువకులపై దాడి చేసిన వ్యక్తులపై ప్రభుత్వాధికారులు చట్టపరమైన చర్యలు చేపట్టి కఠినంగా శిక్షించాలని కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు కొంకటి రాములు డిమాండ్ చేశారు. కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చాక దళిత సామాజిక వర్గాలపై దాడులు జరుగుతున్నాయని తెలిపారు. అధికారంలో ఉన్న ప్రభుత్వాలు దళిత సామాజిక వర్గాలను అణచివేతకు గురిచేస్తున్నాయని మండిపడ్డారు. దాడి చేసిన వ్యక్తులపై చర్యలు చేపట్టాలని కోరారు. మండలాధ్యక్షుడు రత్నాకర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ ఒగ్గు దామోదర్, నాయకులు మంకాల ప్రవీణ్, శానగొండ శ్రావణ్, బోనగిరి రాజేందర్, రెడ్డి రామకృష్ణారెడ్డి, మచ్చ కుమార్, సందీప్ పాశం బాల్‌రెడ్డి, నవీన్ పాల్గొన్నారు.

నిరుపేద వధువుకు పుస్తె మట్టెల అందజేత



నవ తెలంగాణ - దౌల్తాబాద్

బాల్య దశలోనే తండ్రి, మూడు సంవత్సరాల క్రితం తల్లిని కోల్పోయి అనాథగా మారిన యువతి వివాహానికి పుస్తె మట్టెలు అందజేసి పెళ్లి పెద్దగా నిలిచారు ఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు, సామాజిక ప్రజా సేవకురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్. గురువారం దౌల్తాబాద్ మండలం దీపాయంపల్లి గ్రామంలో నిరుపేద వధువు గొల్ల సమీరా వివాహానికి పుస్తె మట్టెలు, పెళ్లి చీర అందజేశారు. కార్యక్రమంలో ఎస్ఆర్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి పుట్ట రాజు, కోశాధికారి మహమ్మద్ ఉమర్, సీనియర్ జర్నలిస్టులు శంభు లింగం, మహేష్, యాదగిరి, గ్రామస్తులు కుమార్, సందీప్, సురేష్, యాదగిరి, భూమయ్య పాల్గొన్నారు.

ఈ ఎంపీడీఓ మాకొద్దు



నవ తెలంగాణ టేక్మాల్

'మీరు మండల అభివృద్ధి అధికారి కదా! ఇన్ని రోజులు మీ పర్యవేక్షణ ఏమైంది? పంచాయతీ కార్యదర్శుల సమయపాలన, పారిశుద్ధ్యం ఇప్పుడు గుర్తుకు వచ్చిందా? టేక్మాల్ మండల ఎంపీడీఓ భారతి పంచాయతీ కార్యదర్శులను మానసికంగా వేధిస్తున్నారు. ప్రజాప్రతినిధులను లెక్క చేయకుండా ఇష్టమచినట్టు వ్యవహరిస్తున్నారు. ఎంపీడీఓ మాకొద్దు' అని ఎంపీపీ చింత స్వప్న రవి, మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షులు శ్వేత శేఖర్ రెడ్డి, మండల సర్పంచ్ లు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. పంచాయతీ కార్యదర్శులను తన ఇంటి నౌకార్లుగా ఇబ్బంది పెడుతున్నారని, మండల పంచాయతీ కార్యదర్శులకు అండగా ఉంటామని టేక్మాల్ మేజర్ గ్రామ సర్పంచ్ నాయికోటి సుప్రజ భాస్కర్, మండల సర్పంచ్‌లు అన్నారు. ఎంపీడీఓ తీరుపై ఎమ్మెల్యే చంటి క్రాంతికిరన్, జిల్లా కలెక్టర్‌కు విన్నవించామన్నారు. వెంటనే ఎంపీడీఓను బదిలీ చేయాలని కోరారు.

కలెక్టర్ ఆదేశాలతో కదిలిన మున్సిపల్



నవతెలంగాణ జహీరాబాద్

వర్షపు వరద నీరు వెళ్ళేందుకు ఉన్నటువంటి డ్రైనేజీలపై చేపట్టినటువంటి నిర్మాణాలను తొలగించాలని జిల్లా కలెక్టర్ ఇచ్చిన ఆదేశాల మేరకు గురువారం మున్సిపల్ కమిషనర్ మల్లారెడ్డి జెసిబి సహాయంతో ఆక్రమణలను తొలగించారు. వరద నీటికి అడ్డంగా ఏ కాలనీలో ఉన్న ప్లాట్లను ఇండ్లను కూడా తొలగిస్తామని అన్నారు. అక్రమంగా కట్టుకున్నటువంటి వారు తక్షణమే వారికి వారు వారి అక్రమణాలను తొలగించుకుంటే మంచిది లేనిపక్షంలో అక్రమణాలను తొలగించడానికి అయిన ఖర్చులను సైతం అక్రమార్కుల వద్ద నుండి వసూలు చేస్తామని అన్నారు. అక్రమ నిర్మాణాలను తొలగించుకోవాలన్నారు.

ముదిరాజుల వెనుకబాటుతనం



నవ తెలంగాణ నర్సాపూర్

రిజర్వేషన్లు అనుకూలంగా లేకపోవడం వల్లనే ముదిరాజులు రాజకీయంగా వెనకబాటు తనంలోనే ఉండిపోయారని ముదిరాజ్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు అల్లాదుర్గం సురేష్ అన్నారు. గురువారం శివంపేట మండల కేంద్రంలో నిర్వహించిన ముదిరాజ్ ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడుతూ ముదిరాజులను ప్రధానపార్టీలన్నీ కేవలం ఓటు బ్యాంకుగా మలుచుకున్నాయన్నారు. హైదరాబాద్ తొలి మేయర్ దివంగత కొరివి కృష్ణ జయంతి వేడుకల సందర్భంగా ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు ముద్దగల్ల లక్ష్మీనర్సయ్య ఆధ్వర్యంలో ముదిరాజ్ సంఘం జెండావిష్కరణతో పాటు కొరివి కృష్ణ విగ్రహ ఏర్పాటుకు మార్కెట్ వద్ద భూమిపూజ చేశారు. నర్సాపూర్ టీడీపి ఇంచార్జ్ రమణ రావు,ముదిరాజ్ సంఘం జిల్లా సీనియర్ పిట్ల సత్యనారాయణ, సర్పంచులు సోము అశోక్, బండారి శ్యామల వెంకటేష్, రంగపల్లి పార్వతి సత్యం, తలారి శివులు, పిట్ల సుగుణ శ్రీనివాస్, ఉపసర్పంచులు పద్మ వెంకటేష్, నవీన్,పోల్దాస్ సంధ్య వెంకటస్వామి, నాయకులు భవన్నగారి శ్రీనివాస్, గుణంగారి రాజు, కములయ్యగారి వెంకటేష్, ముద్దగల్ల రాజు, లస్కర్ నర్సింలు , ఆంజనేయులు, పెద్దపులి యాదగిరి, జనుముల గణేష్, గులయగారి సుదర్శన్, పెద్దపులి శంకర్, ఉప్పరి సంతోష్ కుమార్, మన్నెగల్ల సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ కలహాలతో వివాహిత ఆత్మహత్య



నవ తెలంగాణ మెదక్ టౌన్

కుటుంబ కులాలతో వివాహిత ఆత్మహత్య చేసుకున్న సంఘటన మెదక్ పట్టణంలోని జమ్మికుంటలో చోటు చేసుకుంది. మెదక్ పట్టణానికి చెందిన ఇప్ప ప్రవీణ్ తో నవీన (23)కు పెళ్లి జరిపించారు. కొన్ని రోజులు సజావుగానే సాగిందని, భర్త తాగుడుకు బానిస కావడంతో తరచూ భార్యాభర్తల మధ్య గొడవలు ఏర్పడ్డాయని తెలిపారు. బుధవారం రాత్రి ఇంట్లో ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు.

108 అంబులెన్స్‌లోనే ప్రసవం



నవతెలంగాణ-జహీరాబాద్

పురిటి నొప్పులతో బాధపడుతూ ఆసుపత్రికి వెళ్తున్న ఓ గర్భిణి.. 108 అంబులెన్స్‌లోనే ప్రసవించింది. ఈఎంటీ సంగమేశ్వర్ చాకచక్యంగా వ్యవహరించడంతో తల్లీబిడ్డా క్షేమంగా ఉన్నారు. వివరాల్లోకి వెళ్తే.. మొగుడంపల్లి మండలంలోని గోపన్‌పల్లి గ్రామానికి చెందిన సుజాతకు గురువారం ఉదయం పురిటి నొప్పులు రావడంతో.. 108 సిబ్బందికి కాల్ చేశారు. కాల్ అందుకున్న ఈఎంటి సంగమేశ్వర్, పైలెట్ ప్రశాంత్ కుమార్‌లు గోపనపల్లి గ్రామానికి చేరుకొని గర్భిణీతో ఆమె కుటుంబ సభ్యులను తీసుకుని 108 వాహనంలో వైద్యశాలకు వెళ్తున్నారు. అయితే మార్గమధ్యంలో సుజాతకు పురిటి నొప్పులు ఎక్కువ అయ్యాయి. గమనించిన ఈఎంటి సంగమేశ్వర్ పీఆర్సీ వైద్యులకు ఆన్‌లైన్‌లో విషయాన్ని తెలియజేశారు. ఆ వైద్యుల సూచన మేరకు సంగమేశ్వర్ చికిత్సలు నిర్వహించడంతో మార్గమధ్యంలోనే సుజాత పండంటి ఆడ పాపకు జన్మనిచ్చింది. వైద్యుడి సూచన మేరకు తల్లి, పాపను జహీరాబాద్ కమ్యూనిటీ వైద్యశాలలో క్షేమంగా చేర్పారు.

బీజేపీకి దేశాన్ని పాలించే హక్కు లేదు

- ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాల హామీ ఏమైంది?
- పేదలపై పన్నులు.. పెద్దలకు రాయితీలు
- సీపీ(ఐ)ఎం మెదక్ జిల్లా కార్యదర్శి ఏ.మల్లేశం

నవతెలంగాణ - మెదక్

పేదల నడ్డి విరుస్తున్న బీజేపీ ప్రభుత్వానికి దేశాన్ని పాలించే హక్కు లేదని సీపీ(ఐ)ఎం జిల్లా కార్యదర్శి ఏ.మల్లేశం పేర్కొన్నారు. గురువారం కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల పై సీపీ(ఐ)ఎం ఆధ్వర్యంలో మెదక్ పోస్ట్ ఆఫీస్ వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. దేశంలో రోజు రోజుకి నిత్యవసర సరుకుల ధరలు హద్దు అదుపు లేకుండా పెరిగిపోతున్నాయన్నారు. బియ్యం, పప్పు, కూరగాయలు, నూనె ధరలు పెరిగి ఆకాశాన్నంటుతున్నాయని వాపోయారు. దేశంలో కోట్లాదిమంది ప్రజలు పేదరికంలో మగ్గుతున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కె.మల్లేశం, బస్వరాజ్, జిల్లా కమిటీ సభ్యులు సంతోష్, గీత నాయకులు ప్రవీణ్, షౌకత్ అలీ, జగన్, రాజిరెడ్డి, దాసు, సిద్ధమ్మ పాల్గొన్నారు.

నవ తెలంగాణ సిద్దిపేట అర్బన్: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజా సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని, ఒకవైపు పేదలపై భారాలు వేస్తూ, ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తూ మరోవైపు కార్పొరేట్లకు, పెట్టుబడిదారులకు లక్ష కోట్ల రూపాయలను రాయితీలు ఇచ్చి రాష్ట్రాల హక్కులను హరిస్తూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాలను నిరసిస్తూ ప్రజలు ఉద్యమించాలని సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్ పిలుపునిచ్చారు. గురువారం సీపీఎం కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా సిద్దిపేట కొత్త బస్టాండ్ చౌరస్తాలో సిపిఎం సిద్దిపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా శశిధర్ మాట్లాడుతూ రోజురోజుకు నిత్యవసర సరుకులు ధరలు అద్వాదులు లేకుండా పెరుగుతున్నాయని బియ్యం ధరలకు కూడా రెక్కలు వచ్చాయని ఉప్పు పప్పులు ధరలు కూరగాయలు పేదలకు అందుబాటులో లేకుండా ధరలు విపరీతంగా పెరిగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు.



సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాముని గోపాల స్వామి, జిల్లా కమిటీ సభ్యులు చోప్పరి రవికుమార్, సింగిరెడ్డి నవీన, తిప్పారపు శ్రీనివాస్, నాయకులు జాలీగపు శిరీష, మామిడాల కనకయ్య, చల్లారపు తిరుపతిరెడ్డి, కొండం సంజీవ్, వంగ రవీందర్ రెడ్డి, వెంకటయ్య, దండు లక్ష్మి కవిత, లక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ- గజ్వేల్ : కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం రోజురోజుకు నిత్యవసర వస్తువుల ధరలను విపరీతంగా పెంచుతూ, మధ్యతరగతి ప్రజల పైన మోయలేని భారాలు మోపుతున్నద, ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ సంస్థలకు తక్కువ ధరలకు కట్టబెడుతుందని సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య ప్రభుత్వాన్ని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక





విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా కార్యక్రమంలో భాగంగా గజ్వేల్ పట్టణంలో సిపిఎం గజ్వేల్ మండల కమిటీ ఆధ్వర్యంలో గజ్వేల్ పట్టణ సంగాపూర్ కామన్ వద్ద సిపిఎం పార్టీ జెండాలతో నిరసన వ్యక్తం చేశారు. మనువాద బిజెపిని ఓడించాలని, ప్రజాస్వామికవాదులు అందరు కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు అహ్మద్ పాష, వెంకట చారీ, శేఖర్, సాదక్, నర్సింలు, హాజీ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక ప్రభుత్వాలకు గుణపాఠం చెప్పాలి



నవతెలంగాణ-పటాన్‌చెరు

ప్రజా వ్యతరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు తగిన గుణపాఠం చెప్పాలని సీపీఐ(ఎం) పటా న్‌చెరు ఏరియా కమిటీ కార్యదర్శి ఎన్.నర్సింహారెడ్డి పిలుపు నిచ్చారు. పటాన్‌చెరు శ్రామిక భవన్‌లో గురువారం జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో నర్సింహారెడ్డి మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దేశంలో నిత్యావ సరాల సరకుల ధరలు విపరీతంగా పెరిగాయన్నారు. బియ్యం, పప్పులు, కూరగాయల ధరలు ఆకాశాన్ని అంటుతు న్నాయన్నారు. 2014లో ఉన్న నిత్యవసర ధరలను, నేటి ధరలను పరిశీలిస్తే 50 శాతం నుండి 200 శాతం పెరిగాయ న్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా లేబర్ కోడ్‌లను తెచ్చి, కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా వ్యవహరిస్తున్నదని ఆరోపించారు. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రజలకు అనేక హామీలు ఇచ్చి తుంగలో తొక్కి ం దని విమర్శించారు. దళితులకు 3 ఎకరాల భూమి ఏమైం దిని ప్రశ్నించారు. డబుల్ బెడ్రూం ఇండ్లు అర్హులకు ఇవ్వలే ద ని.. గృహలక్ష్మి పథకం దరఖాస్తుదారులకు సర్వే చేసి రూ.3 లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో సీపీఐ(ఎం) ఏరియా కమిటీ సభ్యులు నాగేశ్వరరావు, పాండు రంగారెడ్డి,జార్జ్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

దిగ్విజయంగా ముగిసిన 72 గంటల సామూహిక ప్రార్థన

- కర్మాగార కొనుగోలుకు నడుం బిగించిన జయహెూ జహీరాబాద్ బృందం
- రూ.6 కోట్ల విలువైన షేర్లు ప్రకటన
- తనవంతుగా రూ.కోటి ప్రకటించిన వసంత్

నవతెలంగాణ-జహీరాబాద్

ఢిల్లీ వసంత్ ఆధ్వర్యంలో జయహెూ జహీరాబాద్ బందం చేపట్టిన 72 గంటల సామూహిక ప్రార్థన గురువారంతో దిగ్విజయంగా ముగిసింది. 'మట్టి మనుషుల మనోగతం.. భూమి పుత్రుల ఆకలి కేక' అంటూ ఈనెల 4న(సోమవారం) ఢిల్లీ వసంత్ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించిన విషయం తెలిసిందే. దళిత బంధు పథకం డబ్బుతో స్థానిక చక్కర కర్మాగారాన్ని జహీరాబాద్ రైతులకు సొంతం చేయాలనే వినూత్న ప్రతిపాదనను ఢిల్లీ వసంత్ చేశారు. ఈ ఆలోచనను అమలు చేసే క్రమంలో ప్రభుత్వపరంగా సహకరించాలని బహిరంగ విన్నపం చేసి.. ఈ సామూహిక ప్రార్థన చేపట్టారు. కాగా గురువారం జరిగిన ముగింపు ప్రార్థనలో వివిధ గ్రామాల రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. బూర్దిపాడ్ గ్రామ నివాసి అయిన మాజీ సర్పంచ్ లాలప్ప ఈ సమావేశంలో మాట్లాడుతూ.. 'ఆరు నూరైనా మన కర్మాగారాన్ని మనమే కొందామం' అంటూ ధైర్యాన్ని నూరి పోశారు. జయహెూ జహీరాబాద్ బంద సభ్యుడైన మహిపాల్ యాదవ్ తనవంతుగా రూ.5లక్షల విలువైన షేర్లను ప్రకటించాడు. అంతే కాకుండా వంద మందికి తగ్గకుండా కనీసం లక్ష రూపాయలు విలువైన ఒక్కొక్క వాటాదారుడిని భాగస్వామ్యం చేస్తానని తొలి అడుగు వేశాడు. దీనికి స్పందనగా మరో బంద సభ్యుడైన రైతు నాయకుడు మాధవరెడ్డి మాట్లాడుతూ.. తనవంతుగా రూ.3 లక్షల మొత్తంతో వాటా, అలాగే 50 మంది వాటాదారులని ఒప్పిస్తానని మరో అడుగు ముందుకేశాడు. ఢిల్లీ పాదయాత్ర బంద సభ్యుడైన గోవింద్ రెడ్డి మరో అడుగు ముందుకేసి.. తన కుటుంబం నుంచి ఆరు లక్షల మొత్తంతో పాటు ఓ 50 మందిని వాటాదారులుగా చేస్తానని హామీ ఇచ్చాడు. ఇతర బంద సభ్యులు అశోక్ పాటిల్ రూ.3 లక్షల మొత్తంతో పాటు ఓ 50 మందిని, యువ నాయకుడు విశాల్ గోడకే మూడు లక్షలు మొత్తంతో పాటు ఓ 50 మందిని షేర్ హెూల్డర్స్ గా చేస్తామని



నడుం బిగించారు. తన బృంద సభ్యుల ఉత్సాహం చూసి ఢిల్లీ వసంత్ తనవంతుగా కోటి రూపాయల షేర్ మొత్తాన్ని ప్రకటింటారు. ఇప్పటికే సామాజికవేత్త జెడి లక్ష్మీనారాయణ చేతుల మీదుగా విడుదలైన గోల్డెన్ మేనిఫెస్టోలో ఈ అంశం పేర్కొని ఉన్నందున జెడి లక్ష్మీనారాయణతో పాటు వివిధ రాష్ట్రాల మేధావు లను ఈ ప్రక్రియలో భాగస్వామి చేస్తానని హామీ ఇచ్చాడు. రేపటి నుంచి పట్టణంలోని ప్రముఖులను, వివిధ మండలాల గ్రామాల రైతులని సంప్రదించి ఈ ప్రక్రియను మరింత వేగవంతం చేస్తామని తీర్మానం చేశారు. కర్మాగారం, రైతులు, కార్మికులు తక్షణమే ఎదుర్కొంటున్న సమస్యలపై వారం రోజుల తర్వాత అంటే వచ్చే గురువారం నుంచి సత్యాగ్రహం జహీరాబాద్‌లో ప్రారంభిస్తామని మరో తీర్మానం చేశారు. ప్రభుత్వం నుంచి సరైన స్పందన వచ్చే విధంగా ప్రభుత్వ పెద్దలతో, అధికారులతో కూడా సంప్రదిస్తామని చెప్పారు. 72 గంటల సామూహిక ప్రార్థనకు ముఖ్యఅతిథిగా మెథడిస్ట్ చర్చ్ డిస్టిక్ సూపర్ ఇండెంట్ రెవరెండ్ జాన్ వెస్లీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఢిల్లీ వసంత్ చేపట్టిన సామూహిక దీక్షకు ఆశీర్వాదం అందించి తన బృందంతో ప్రార్థనలు చేశారు. ఉదయం తెలంగాణ వాటర్ రిసోర్స్ కార్పొరేషన్ చైర్మన్ వి ప్రకాష్ రావు కూడా సామూహిక ప్రార్థన శిబిరాన్ని షెట్కార్ ఫంక్షన్ హాల్ లో సందర్శించి ఆయా గ్రామాల మట్టి నమూనాలను తిలకించి ఢిల్లీ వసంత్ బందానికి ప్రశంసించారు. బిల్లీ పురం మాధవరెడ్డి, మహిపాల్ యాదవ్, కష్టయ్య అశోక్ పాటిల్, విశాల్ గోడకే, గోవింద్ రెడ్డి, రహీమ్ ఖురేషి, మాదినం శివ, నారాయణ, శంకరయ్య, ఓంకార్, దినేష్, వెంకట్, ప్రశాంత్, సాయి రెడ్డి, మల్లికార్జున్, ముదిగొండ శ్రీనివాస్, భూమన్ స్టీవెన్సన్, విష్ణు, సుశాంత్, శ్రీకాంత్, సంగమేష్ తదితరులు పాల్గొన్నారు.

గీతం అధ్యాపకులకు భారీ ప్రాజెక్టులు, గ్రాంట్లు



నవ తెలంగాణ - పటాన్‌చెరు

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం హైదరాబాద్ లో పనిచేస్తున్న అధ్యాపకులకు శాస్త్ర, సాంకేతిక పరిశోధనా మండలి (సెర్బ్), ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ సైన్స్ రీసెర్చ్ (ఐసీఎస్ఎస్ఆర్)ల నుంచి గణనీయమైన పరిశోధనా గ్రాంట్లు మంజూరైనట్టు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు గురువారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు.గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ శిర్పేందు ఘోష్, 'జీవ పొరతో ప్రోటీన్ల వక్రత నియంత్రిత పరస్పర చర్య పరమాణువు నిర్మాణం, సెల్యులార్ ధర్మంలో దాని ఔచిత్యం: స్పెక్ట్రోస్కోపిక్, మెక్రోసోఫిక్ అధ్యయనం' కోసం రూ.33 లక్షల గ్రాంటును సెర్బ్ నుంచి పొందినట్టు వివరించారు. ఈ ప్రాజెక్టులో భాగంగా, జీవ పొరలతో ప్రోటీన్ పరస్పర చర్యల వెనుక ఉన్న క్లిష్టమైన విధానాలను, సెల్యులార్ పనితీరుపై వాటి ప్రభావాన్ని పరిశోధించడం లక్ష్యంగా పెట్టుకున్నట్టు తెలిపారు.రసాయన శాస్త్ర విభాగానికే చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ నివేదిత సిక్దర్, 'ఎలక్ట్రోకెమికల్ సీవో2 తగ్గింపు ప్రతిచర్య కోసం నూతన ఉత్ప్రేరకాల ఇంజనీరింగ్ చేయడానికి ఉపరితలం: పోరస్ ఎలక్ట్రోడ్లపై కలసికట్టు విధానాన్ని అర్థం చేసుకోవడం' కోసం రూ.26.40 లక్షల గ్రాంటును సెర్బ్ మంజూరు చేసిందన్నారు.కౌటిల్యా స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీలో అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ అమరేంద్ర పాండేకు రూ.11.50 లక్షల గ్రాంటు ఐసీఎస్-ఎస్ఆర్ ద్వారా మంజూరైనట్లు అయన తెలిపారు.

కులవృత్తులను ఆదుకుంటున్న కేసీఆర్



నవతెలంగాణ-సదాశివపేట

సీఎం కేసీఆర్ అన్ని కులవృత్తిదారులకు చేయూతనిస్తూ.. వారిని ఆదుకుంటున్నారని సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే, పార్టీ జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర హ్యాండ్లూమ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ చింత ప్రభాకర్ అన్నారు. సదాశివపేట పట్టణంలోని సిద్దాపూర్ గ్రామంలో గురువారం చేపట్టిన గొర్రెల పంపిణీ ఆయన పాల్గొని.. లబ్ధిదారులకు గొర్రెలను పంపిణీ చేశారు. అనంతరం చింతా ప్రభాకర్ మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడా లేని విధంగా అన్ని కులాల వారికి సీఎం కేసీఆర్ చేయూతను అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ విద్యాసాగర్ రెడ్డి, వెటర్నరీ డాక్టర్ శ్రీమతి కళ్యాణి, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు కోడూరి అంజయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గడీల సుదీర్ రెడ్డి, పట్టణ మండల పార్టీ అధ్యక్షులు చీల మల్లన్న, పెద్దగొల్ల ఆంజనేయులు, ఎంపీటీసీ సునీతా సుధాకర్, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

కవిత టీచర్‌కు ఎమ్మెల్యే ప్రసంశలు..



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బొల్లారం పబ్లిక్ స్కూల్‌కు చెందిన సీనియర్ టీచర్ కవితను పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ప్రసంశించారు. జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో గురువారం జరిగిన గురుపూజ మహెూత్సవ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు కవిత అద్భుతమైన పాటను పాడి అందరినీ అలరించారు. ఈ పాటను బొల్లారం పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ ప్రభు కుమార్ అద్భుతంగా స్వరపరిచారు. పాఠశాల యొక్క విజయాలు, విలువలను పాటతో వినిపించారు. ఆమె మధురమైన స్వరం, స్ఫూర్తిదాయకమైన సాహిత్యానికి ప్రేక్షకులు ఆమెను అభినందిం చారు. పాఠశాల సంస్కృతికి, ప్రతిష్ఠకు ఆమె చేసిన కృషికి ఎమ్మెల్యే పటాన్‌చెరు గూడెం మహిపాల్‌రెడ్డి నుంచి ప్రత్యేక ప్రశంసలు అందుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



మోడ్రన్ దోబీఘాట్ నిర్మాణానికి రూ.2 కోట్లు మంజూరు

మంత్రికి ధన్యవాదాలు తెలిపిన జహీరాబాద్ రజక సంఘం

నవతెలంగాణ-జహీరాబాద్

రజక సోదరుల సౌకర్యార్థం జహీరాబాద్ పట్టణంలో సకల సదుపాయాలతో మాడ్రన్ దోబీ ఘాట్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.2కోట్ల టీయూఎఫ్ఐడీసీ నిధులను మంజూరు చేసింది. దీంతో జహీరాబాద్ రజక సంఘం నాయకులు హైదరాబాదులో ఆర్థిక వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావుని, ఎమ్మెల్యే మాణిక్‌రావులను కలిసి సన్మానించి.. ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా రజక సంఘం సభ్యులు మాట్లాడుతూ.. రాష్ట్ర ఆవిర్భావం అనంతరం కుల వృత్తిదారులను సీఎం కేసీఆర్ ఆదుకుంటున్నారన్నారు. తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి, వర్ధంతిలను అధికారికంగా నిర్వహించాలని ఉత్తర్వులు జారీ చేయడం పట్ల కేసీఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కాగా జహీరాబాద్ పట్టణంలో చాకలి ఐలమ్మ విగ్రహ ఏర్పాటుకు సహకరించాలని మంత్రికి విజ్ఞప్తి చేయగా.. ఆయన వెంటనే స్పందిస్తూ త్వరలోనే విగ్రహం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు నామరవికిరణ్, రజక సంఘం డివిజన్ కమిటీ నాయకులు కిష్టప్ప, రంజోల్ వెంకటేశం మడివాల్, పట్టణ అధ్యక్షుడు సందీప్ రాజ్, శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి రాజు, మీడియా ఇన్చార్జ్ రాజు, రాములు, చందన్, నరసింహ, పండరి, శ్రీకాంత్, లక్ష్మణ్ అశోక్, కృష్ణ ,రజక సంఘం నాయకులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత



నవతెలంగాణ-రామచంద్రాపురం

భారతినగర్ డివిజన్‌లో ఉన్న 7 మంది లబ్ధిదారులకు సుమారు రూ.3,01,500 విలువచేసే సీఎంఆర్ఎఫ్ చెక్కులను గురువారం పట్టణంలోని లక్ష్మీ గార్డెన్స్‌లో ఫైనాన్స్ కమిషన్ చైర్మెన్ భూపాల్ రెడ్డి, భారతి నగర్ డివిజన్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్‌రెడ్డి లబ్ధిదారులకు అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వైద్యం చేయించు కునేం దుకు ఆర్థిక ఇబ్బందులు పడుతున్న వారికి సీఎంఆర్ఎఫ్ ద్వారా ప్రభుత్వం ఆర్థిక సహకారం అందిస్తున్నదన్నారు. కాగా హైదరాబాద్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి సహకారంతో ఈ చెక్కులు వచ్చినట్టు కార్పొరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ బీఆర్ఎస్ నాయ కులు జైపాల్ రెడ్డి, కుమార్ గౌడ్, జగన్నాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గూడెం విష్ణువర్ధన్ రెడ్డి అకాల మరణం తీరని లోటు

ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డిని పరామర్శించిన ప్రముఖ గాయని మంగ్లీ



నవతెలంగాణ-పటాన్‌చెరు

పటాన్ ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కుమారుడు గూడెం విష్ణువర్ధన్‌రెడ్డి అకాల మరణం పట్ల ప్రముఖ గాయని మంగ్లీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గురువారం పటాన్ చెరు పట్టణంలో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డిని పరామర్శించి.. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఎంతో భవిష్యత్తు ఉన్న విష్ణు మరణం తనను తీవ్రంగా కలిసి వేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరుడు గూడెం మధుసూదన్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగం నాయకులు చెన్నారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు అండగా సీఎం సహాయ నిధి



నవతెలంగాణ-పటాన్‌చెరు

ఆపత్కాల సమయంలో నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తోందని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని రూప శ్రీ కాలనీకి చెందిన గరాట రెడ్డి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. మెరుగైన వైద్యం కోసం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ద్వారా సీఎంఆర్ఎఫ్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు మంజూరైన రెండున్నర లక్షల రూపాయల ఎల్ఓసిని గరాట రెడ్డి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే అంద చేశారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు చంద్రశేఖర్‌తదితరులు పాల్గొన్నారు.

అలుగు పారుతున్న అందోల్ పెద్ద చెరువు



డివైడర్‌ను తొలగించిన అధికారులు

నవతెలంగాణ-జోగిపేట

ఏకధాటిగా కురుస్తున్న వర్షాలకు అందోలు పెద్ద చెరువు అలుగు పారు తున్నది. నీటి ప్రవాహం ఎక్కువగా ఉండడంతో ఆ నీరంతా 161 నేషనల్ హైవే రోడ్డుపైన నిలిచిపోయి.. ప్రయాణికులకు ఇబ్బందులు పడుతున్నారు. దీంతో గురువారం అందోల్ జోగిపేట మున్సిపల్ కమిషనర్ తిరుపతి, వైస్ చైర్మెన్ ప్రవీణ్ తదితరులు అక్కడికి వెళ్లి పరిశీలించారు. నీటి ప్రవాహానికి తూములో నుండి నీరు తొందరగా వెళ్లకపోవడంతో ఆ నిరంత రోడ్డుపై ప్రవహిస్తున్నదని గుర్తించి.. రోడ్డుపై నిర్మించిన డివైడర్‌ను జెసిబి సహాయంతో తొలగించారు. దీంతో రోడ్డు పైన ఉన్న నీరంతా తొందరగ పారుతుంది. బీఆర్ఎస్ నాయకులు నాగరత్నం గౌడ్, వెంకటేశం తదితరులు ఉన్నారు.

దళితుల మీద దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-సదాశివపేట

బోనాలు తీస్తున్న దళిత మహిళలను కులం పేరుతో దూషిస్తూ.. వారిపై దాడికి పాల్పడిన దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు పి.అశోక్ డిమాండ్ చేశారు. కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం(కేవీపీఎస్) సదాశివపేట కార్యకర్తల సమావేశాన్ని సంఘం కార్యాలయంలో గురు వారం నిర్వహించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ.. నార్సింగి మున్సిపాల్టీ పరిధిలోని వట్టి నాగులాపల్లి గ్రామంలో బొడ్రాయి పండుగ సందర్భంగా దళిత మహిళలు బోనాలు తీస్తుండగా.. అదే గ్రామానికి చెందిన అగ్రవర్ణ వ్యక్తులు దళితులను కులం పేరుతో దూషించి దాడికి పాల్పడ్డారన్నారు. అగ్రవర్ణాల వారు బోనాలు తీసిన తరువాతనే.. మీరు తీయాలని ఉకుం జారీ చేశారని.. ఇది ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. దాడి చేసిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయ వాలని.. కఠినంగా శిక్షిం చాలన్నారు. ఇలాంటి ఘటనలు పున రావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు సుధాకర్, శ్రీనివాస్, మల్లేష్, దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం చేసిన 20వ వార్డు కౌన్సిలర్ చందర్



నవతెలంగాణ -జోగిపేట

శ్రావణమాసాన్ని పురస్కరించుకొని జోగిపేట శ్రీ సత్యసాయి బాబా మందిరంలో అందోల్ జోగిపేట 20వ వార్డు కౌన్సిలర్ చందర్ నాయక్ దంపతుల ఆధ్వర్యంలో గురువారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిం చారు. అనంతరం ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తి చింతనతో ఉండాలని, అన్నదానం చేయడం మహాభాగ్యం అన్నారు.

సమస్యల పరిష్కారానికి ఉద్యోగుల సమ్మె..

మూతబడిన విద్యాశాఖ కేంద్రం

- ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు,ఉపాధ్యాయులు
- 20ఏండ్లుగా పనిచేస్తున్నా రూ.11వేల జీతమే..
- మా సమస్యలను ప్రభుత్వమే గుర్తించాలి : సమగ్ర శిక్షణా అభియాన్ ఉద్యోగులు

నవతెలంగాణ-మునిపల్లి

జిల్లా విద్యాధికారి కార్యాలయానికి. మండల విద్యాధికారి కార్యాలయాన్ని అనుసంధానిస్తూ మండల స్థాయిలో మండల వనరుల కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ వ్యవస్థ కొనసాగేందుకు గాను మండల స్థాయిలో ఎంఐఎస్ కోఆర్డినేటర్, కంప్యూటర్ ఆపరేటర్, మెసెంజర్లు, కాంప్లెక్స్ స్థాయిలో సీఆర్పిల వ్యవస్థను ప్రభుత్వం ప్రవేశపెట్టింది. మండలంలోని పాఠశాలల బలోపేతంతో పాటు ఎప్పటికప్పుడు పాఠశాలల అభివృద్ధి సమాచారాన్ని రాష్ట్రానికి, జిల్లాకు చేరవేస్తూ, వ్యవస్థ సజావుగా పనిచేయడంలో వీరిది సింహభాగం. పాఠశాలల్లో విద్యార్థుల నమోదు మొదలుకొని మధ్యాహ్న భోజనం పథకం అమలు, ఉపాధ్యాయుల బదిలీలు, ఉపాధ్యాయుల జీతాల పంపిణీ పంపిణీ, పారిశుధ్య కార్మికుల నియామకం, అట్టి వ్యవస్థ కొనసాగింపు మధ్యాహ్న భోజన బిల్లుల చెల్లింపులు వంటి అనేక కార్యక్రమాల అమలులో ఈ పొరుగు సేవల సిబ్బందే కీలకపాత్ర పోషిస్తారు. అంతేకాకుండా ప్రభుత్వం చేపట్టి ప్రతి విద్యా సంబంధమైన కార్యక్రమాల్లో మండల వనరుల కేంద్రం సిబ్బందిదే ముఖ్యమైన పాత్ర. అలాంటి శాఖలో గత 20 ఏండ్లుగా పనిచేస్తున్నా.. చాలీచాలని వేతనాలే వస్తున్నాయని.. దీంతో కుటుంబ పోషణ భారంగా మారుతున్నదని సదరు ఉద్యోగులు వాపోతున్నారు. ఈ నేపథ్యంలో తమను విద్యా శాఖలో

> తమ న్యాయపరమైన డిమాండ్లను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులంతా నిరసనలు తెలుపుతున్న విసయం విధితమే. అయితే ఉద్యోగులంతా ఒకేసారి నిరసనకు దిగడంతో మండల వనరుల కేంద్రం మూతబడి.. విద్యాశాఖ విధులు స్తంభించాయి. గత 20 ఏండ్లుగా చాలీచాలని వేతనాలతో నెట్టుకొస్తున్న తమను ప్రభుత్వం గుర్తించి.. విద్యాశాఖలో విలీనం చేయాలని సమగ్ర శిక్షా ఉద్యోగులు విన్నవించారు. అయినప్పటికీ ప్రభుత్వం నుంచి స్పందన రాకపోవడంతో రాష్ట్ర వ్యాప్తంగా మూకుమ్మడి సమ్మెకు దిగారు.

విలీనం చేస్తూ.. మినిమం పే స్కేల్ వర్తింపచేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, బీమా పథకాన్ని వర్తింప జేయాలని డిమాండ్ చేస్తున్నారు. తమ న్యాయపరమైన డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ ఇటీవలే రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ కార్యాలయాన్ని ముట్టడించారు. అయినప్పటికీ ప్రభుత్వం నుంచి సానుకూల స్పందన రాకపోవడంతో జిల్లా స్థాయిలో మూకుమ్మడిగా సమ్మెకు దిగారు. దీంతో మండల వనరుల కేంద్రానికి తాళం పడి.. అక్కడి సేవలు స్తంభించాయి. ఉపాధ్యాయుల బదిలీల సమయంలో కీలక ఉద్యోగులంతా సమ్మెబాట పట్టడంతో మండలంలోని ఉపాధ్యాయులకు దిక్కుతోచని స్థితి ఏర్పడింది. 'ఒక్కొక్కసారి జిల్లా కేంద్రం నుంచి అర్ధరాత్రి మెసేజ్ వస్తే అప్పటికప్పుడు సమాచారం ఇచ్చిన సందర్భాలు ఉన్నాయని.. తాము 24 గంటలు పని చేయాల్సి వస్తుందని, ఎప్పుడు ఏ సమాచారం ఇచ్చినా వెంటనే తాము విధులు నిర్వహిస్తున్నామని, కానీ కష్టపడే మా ఉద్యోగుల పట్ల నిర్లక్ష్య వైఖరి, శ్రమ దోపిడి తప్ప



మరేం లేదు' అని ఉద్యోగులంతా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యా వ్యవస్థ పటిష్టత కోసం తెర వెనుక తాము చేసే కృషిని ప్రభుత్వం గుర్తించడం లేదని వాపోతున్నారు. మునిపల్లి మండల కేంద్రంలో 20 ఏండ్లుగా పనిచేస్తున్న మెసెంజర్‌కు రూ.11వేలు జీతం వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా ప్రభుత్వం సమగ్ర శిక్ష అభియాన్‌లో పనిచేస్తున్న ఉద్యోగుల పట్ల సానుకూల దృకృథం పెంపొందింప చేసి, వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఇప్పటికీ నా జీతం రూ.11 వేలు మాత్రమే..



గత 20 ఏళ్లుగా మునిపల్లి మండల కేంద్రంలో మెసెంజర్‌గా పని చేస్తున్నాను. ఇప్పటికీ నా జీతం రూ.11 వేలకు మించలేదు. ఈ జీతంతో నా కుటుంబాన్ని ఎలా పోషించుకోగలను. ప్రభుత్వం వెంటనే మా డిమాండ్లను నెరవేర్చాలి.

- జనార్ధన్, మెసెంజర్, మండలం కేంద్రం మునిపల్లి



నేరాల అదుపు కోసం పటిష్ట చర్యలు

నవతెలంగాణ-జహీరాబాద్

నేరాల అదుపు కోసం కట్టుదిట్టమైన చర్యలను చేపడు తున్నట్టు జిల్లా ఎస్పీ రమణ కుమార్ తెలిపారు. స్థానిక మహేంద్ర అండ్ మహేంద్ర ఆడిటోరియంలో గురువారం ఏర్పాటుచేసిన సరిహద్దు రాష్ట్రాల పోలీసుల సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. తెలంగాణలో త్వరలోనే ఎన్నికలు జరగనున్నందున సరిహద్దులోని రాష్ట్రాలతో సఖ్యత ఏర్పాటు చేసుకొని ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు కట్టుదిట్టమైన ప్రణాళికను రూ పొందిస్తున్నామ న్నారు. కర్నాటక, మహారాష్ట్ర సరిహద్దు పోలీసులతోపాటు కామారెడ్డి ఎస్పీ శ్రీనివాసరెడ్డి, బీదర్ జిల్లా ఎస్పీ చిన్న బసవన్నలతో కలసి పలు అంశాలపై సుదీర్ఘ చర్చించామన్నారు. సంబంధిత శాఖల అధికారులతో పలు అంశాలపై ఒప్పందం జరిగిందన్నారు. సరిహద్దుల్లో జరుగుతున్న నేరాలను అదుపు చేసేందుకు కట్టుది ట్టమైన ప్రణాళికతో పాటు చెక్ పోస్టుల ఏర్పాటుకు అంగీ కారం కుదిరిందన్నారు. అక్రమ రవాణా, ఓటర్ల తరలింపు లాంటి కార్యక్రమాలపై చెక్‌పోస్టులను ఏర్పాటు చేసేం దుకు సంబంధిత రాష్ట్రాల పోలీసులతో అంగీకారం కుదుర్చుకున్నట్టు తెలిపారు. ఈ సమావేశంలో జహీరాబాద్ డీఎస్పీ రఘు, సీఐ రాజు చించోళ్లి, బీమల్ హెడ్, మహారాష్ట్ర, కర్ణాటక సరిహద్దు పోలీస్ సిబ్బంది, జహీరాబాద్ నియోజకవర్గ పోలీసులు పాల్గొన్నారు.



ఘనంగా భారత్ జూడో యాత్ర ప్రథమ వార్షికోత్సవం

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

నియోజకవర్గ కేంద్రంలో రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర చేపట్టి ఒక సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా టీపీసీసీ ఉపాధ్యక్షులు, మాజీ ఎంపీ సురేష్ షెట్కార్ కుమారుడు రాకేష్ షెట్కార్, టీపీసీసీ ఉపాధ్యక్షులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఆధ్వర్యంలో గురువారం నారాయణఖేడ్ పట్టణంలో ఒక కిలోమీటర్ పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా సంజీవరెడ్డి మాట్లాడుతూ.. నిరుద్యోగుల, కార్మికల, రైతుల, ఉద్యోగుల, అన్ని వర్గాల సమస్యల గురించి రాహుల్ గాంధీ భారత్ జూడో యాత్ర నిర్వహించి ఏడాది పూర్తవుతున్నదన్నారు. ఈ యాత్ర ప్రజలందరినీ ఏకతాటిపైకి తీసుకొచ్చిందన్నారు. కార్యక్రమంలో చంద్ర శేకర్‌రెడ్డి, తాయర్ అలీ, వినోద్ పాటిల్, నియోజ కవర్గం కౌన్సిలర్లు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్‌య యూఐ నాయకులు, మహిళా నేతలు, సేవాదళ్ సభ్యు లు, అనుబంధ సంఘాలు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, మాజీ ఎంపీపీలు, జెడ్పీటీసీలు, మాజీ వార్డ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో ఎమ్మెల్యేలు







నవతెలంగాణ-పటాన్‌చెరు

పటాన్ చెరు పారిశ్రామికవాడలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని జేపీ కాలనీలో గల శ్రీ రుక్మిణి సత్యభామ సహిత శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో నిర్వహించిన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ భూపాల్‌రెడ్డిలు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు, స్థానిక కార్పొరేటర్ మెట్టుకుమార్ యాదవ్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ ప్రభాకర్, కార్పొరేటర్లు పుష్ప నగేష్, సింధు ఆదర్శ్ రెడ్డి, ఏఎంసీ చైర్మెన్ విజయ్ కుమార్ నాయకులు జైపాల్ రెడ్డి, దశరథ్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, అఫ్జల్ తదితరులు పాల్గొన్నారు.

రామచంద్రాపురం : శ్రీ కృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకొని రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని బీహెచ్ఈఎల్ టౌన్షిప్‌లో గల మురళీకృష్ణ దేవాలయంలో నిర్వహించిన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి పాల్గొన్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అశోక్‌నగర్‌లో నిర్వహించిన జన్మాష్టమి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ నిర్వాహకులు ఎమ్మెల్యే జీఎంఆర్ ను ఘనంగా సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం కార్పొరేటర్ పుష్ప నగేష్, మాజీ కార్పొరేటర్ అంజయ్య, ఆదర్శ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, గ్రంథాలయ కమిటీ డైరెక్టర్ కుమార్ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, ఆలయ కమిటీల ప్రతినిధులు పాల్గొన్నారు. రామచంద్రాపురం, భారతినగర్ మరియు తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని గ్రామాలలో ప్రజలు గురువారం శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

నారాయణఖేడ్‌రూరల్ : నారాయణఖేడ్ పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో నిర్వహించిన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి పాల్గొన్నారు. మొదట పూజా కార్యక్రమంలో పాల్గొని.. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు. కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించిన యాజమాన్యాన్ని, శిశు మందిర్ పాఠశాల నిర్వహకులను అభినందిం చారు. అనంతరం ఉట్టి కార్యక్రమంలో పాల్గొన్నారు. తదనం తరం పాఠశాల యాజమాన్యం ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బోక్కస్‌గావ్ ప్యాక్స్ చైర్మెన్ గుండు వెంకట్రాములు, పాటశాల అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు, తదితర నాయకులు పాల్గొన్నారు.

కుంట భూమిలో వెంచర్?

- అనుమతులపై పలు ఆరోపణలు
- నాలా కన్వర్షన్‌పై అనేక అనుమానాలు
- జిల్లా అధికారులకు ఫిర్యాదు

నవతెలంగాణ-జోగిపేట

అందోలు-జోగిపేట మున్సిపాల్టీ పరిధిలోని 161 నేషనల్ హైవే సర్వీస్ రోడ్డులో గతంలో ఉన్న రాజా రాణి కుంటకు సంబంధించిన భూమిని కొందరు కబ్జా చేసి వెంచర్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ వెంచర్‌ను ఏర్పాటు చేస్తున్న స్థలంలో సుమారుగా 22 ఎకరాలకు కుంట ఉండేదని ఆ ప్రాంత రైతులు చెబుతున్నారు. ఈ కుంటలోని రెండు తూములు ద్వారా సుమారుగా 50 ఎకరాలకు పైగా భూములకు నీరు వస్తుండేదని, అలుగు పారుతుండేదని, తద్వారా పంటలను పండించుకునే వారమని తెలిపారు. ప్రస్తుతం వెంచర్ పుణ్యమా అని అలుగు, తూమును చెరబట్టారని ఆరోపిస్తు న్నారు. ప్రస్తుతం మరోక తూము మాత్రమే కనిపిస్తుంది. ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా వెంచర్‌ను నిర్మిస్తున్న నిర్వహకులపై చర్యలు తీసుకోవాలని పలువురు కొరుతున్నారు.





వెంచర్ కోసం నక్షబాటపై కొత్త రోడ్డు..

అందోలు శివారులో ఏర్పాటు చేస్తున్న వెంచర్ రోడ్డు కోసం పురాతన నక్షబాటను వారికి అనుకూలంగా మలుచుకున్నారు. మూడు గుంటల హనుమాన్ దేవాలయం నుంచి మాసానిపల్లి గ్రామం వరకు ఉన్న నక్షబాటపై కోత్తగా మట్టి తో రోడ్డు వేసి వెంచ ర్‌లోకి వేళ్లేందుకు సులువైన మార్గాన్ని ఏర్పాటు చేసుకు న్నారు. నక్షబాటను వెంచర్‌లోకి కలుపు కొవడంపై అక్కడి ప్రాంత రైతాంగాం నిర్వహకులపై ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు.

అక్రమ మార్గంలో నాలా కన్వర్షన్ పూర్తి..

పట్టాభూమిని మార్కెట్ ధరను బట్టి ప్రభుత్వానికి రుసుము చెల్లించుకుని నాలా కన్వర్షన్‌గా మార్చేందుకు అధికారుల అనుమతి ఉంటుంది. ప్రభుత్వ భూములను, చెరువు, కుంట శిఖం భూములను నాలా కన్వర్షన్‌గా (కమర్షియల్ గా) మార్చేందుకు వీలుండదు. చెరువు, శిఖానికి సంబంధించి పట్టాభూములను నాలా కన్వర్షన్‌లోకి మార్చా లంటే ప్రభుత్వం కొన్ని నిబంధనలను పెట్టింది. చెరువు, కుంటల్లోకి నీరు రావడం లేదని సదరు పట్టాదారు దరఖాస్తు చేసుకు ంటే, ఇరిగేషన్ అధికారులు పరిశీలించి, వారిచ్చిన ఎన్ఓసీని రెవెన్యూ శాఖ పరిశీలించి, జిల్లా కలెక్టర్ నివేది కను పంపిం చి, ఆయన ఆమోదంతో కన్వర్షన్‌గా మార్చేం దుకు అవకాశం ఉంటుంది. కానీ అధికారులు ఇక్కడ మాత్రం అవేవి పట్టించుకోకుండా నిబంధనలను తుంగలో తొక్కి నాలా కన్వర్షన్‌గా మార్చేశారు.

జిల్లా అధికారులకు ఫిర్యాదు..

ప్రభుత్వ శిఖం భూమిని కబ్జా చేసి, వెంచర్‌ను ఏర్పాటు చేస్తున్నారని పలువురు జిల్లా కలెక్టర్, ఇరిగేషన్ అధికారులకు ఇటీవల ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. నిబంధనలను పాటించని అధికారులపై, వెంచర్ నిర్వహకులపై చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఇరిగేషన్ శాఖ అధికారులు వెం చర్ స్థలాన్ని పరిశీలించి, విచారణ చేసినట్లు తెలిసింది. ఇప్పటికైన అధికారులు సమగ్ర దర్యాప్తు చేపట్టి, కబ్జాకు గుర వుతున్న శిఖం భూమిని కాపాడాలని రైతులు కోరుతున్నారు.

జోడో యాత్రకు ఏడాది పూర్తి.. కాంగ్రెస్ శ్రేణుల పాదయాత్ర



నవతెలంగాణ-మునిపల్లి

రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర పూర్తి చేసుకుని సంవత్సరం అయినా సందర్భంగా గురువారం మునిపల్లి మండలంలోని బసవేశ్వర విగ్రహం నుంచి మునిపల్లి చౌరస్తా వరకు మూడు కిలోమీటర్ల మేర కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ డిప్యూటీ సీఎం దామోదర రాజనర్సింహ.. ఆయన కుమార్తె త్రిష దామోదర్ హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ రాత్రనకా పగలనకా కష్టపడే కాంగ్రెస్ శ్రేణులకు అందరికీ హృదయపూర్వక నమస్కారాలు తెలిపారు. సంవత్సరం క్రితం చాలా పెద్ద ఎత్తున భారత్ జోడోయాత్రలో పాల్గొన్నామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు పిల్లోడి సతీష్, తాటిపల్లి రాంరెడ్డి, మునిపల్లి సుధాకర్ రెడ్డి, గోపులారం పాండు, నరేందర్ గౌడ్. పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

సర్వాయి పాపన్న జీవితం స్ఫూర్తిదాయకం

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- వెలిమలలో సర్వాయి పాపన్న విగ్రహావిష్కరణ

నవతెలంగాణ-రామచంద్రాపురం

బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న జీవితం నేటి తరాలకు స్ఫూర్తిదాయకమని.. ఆయన స్ఫూర్తిని కొనసా గించాలని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని వెలిమెల గ్రామంలో గీత పారిశ్రామిక సహకార సంఘం వెలిమల గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఎమ్మెల్యే గురువారం ఆవిష్కరించారు. అనంతరం నూతనంగా నిర్మించనున్న శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. తదనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మరాఠయోధుడు ఛత్రపతి శివాజీ సమకాలికుడు తెలుగు గడ్డపైన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ తిరుగుబాటు చేసి.. 33 కోటలను జయించి స్వతంత్ర రాజ్యాలను ఏర్పాటు చేసి గోల్కొండ కోటను 6 నెలల పాటు పాలించిన గొప్ప బహుజన వీరులు అని వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి, వర్ధంతిలను అధికారికంగా నిర్వహించడంతో పాటు చారిత్రక ట్యాంక్ బండ్‌పై ఆయన విగ్రహాన్ని ప్రభుత్వం తరఫున ఏర్పాటు చేయడానికి అనుమతి



ఇచ్చారన్నారు. గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు ఫంక్షన్ హాల్ నిర్మిస్తామని హామీ ఇచ్చారు. పటాన్చెరు పట్టణంలోని సాకి చెరువు కట్టపై త్వరలోనే సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సోమిరెడ్డి, స్థానిక కౌన్సిలర్లు రవీందర్‌రెడ్డి, సుచరిత కొమ రయ్య, శ్రీశైలం, బాబ్జీ, ఉమేష్, మాజీ సర్పంచ్ రాజ్యం మహిపాల్ గౌడ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దేవేం దర్ యాదవ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ మల్లారెడ్డి, ఎక్సైజ్ శాఖ సిఐ సీతారామిరెడ్డి, గీతకార్మిక సంఘం ప్రతినిధులుపాల్గొన్నారు.

నవతెలంగాణ
3
మెదక్
శుక్రవారం | సెప్టెంబరు 08 2023 | www.navatelangana.com

తెగుళ్ల నివారణకు చర్యలు చేపట్టాలి



నవతెలంగాణ-నిజాంపేట

వానాకాలం వరి పంటను ఆశించు తెగుళ్ల నివారణకు తగు చర్యలు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారి సతీష్ కుమార్ అన్నారు. గురువారం రైతులకు ఆయన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాక్టీరియల్ ఎండాకు తెగులు అశించినపుడు ఆకుల పైన పసుపు రంగు నీటి దాగు మచ్చలు ఏర్పడి ఆకుల వెంబడి అలల మాదిరిగా పై నుంచి కిందకి వ్యాప్తి చెందుతుందన్నారు. ఈ తెగులు నివారణకు కాపర్ ఆక్సీ క్లోరైడ్ 3గ్రాముల ప్లాంటమైసిన్ 0.4 గ్రా నీటికి కలిపి వర్షాలు తగ్గిన తర్వాత పిచికారి చేసుకోవాలన్నారు. అగ్గితెగులు అధిక వర్షాలు , గాలిలో అధిక తేమ శాతం ఉన్నపుడు పిలక నుంచి దుబ్బు చేసే దశలో అగ్గి తేగులు గమనించినట్లైతే ట్రైసైక్లోజెల్, మాంకోజెబ్ 2.5 గ్రా లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. పాముపొడ తెగలు నివారణకు ప్రాపికోనజోల్ 1 మి.లీ లేదా హెక్సాకోనజోల్ 2 మి.లీ నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి కావేరి రైతులు తదితరులు పాల్గొన్నారు.

నూతనంగా గొర్రె మేకల మార్కెట్ నిర్వాహణ

స్థానిక సర్పంచ్ పల్వంచ శేఖర్
నవతెలంగాణ-వెల్దుర్తి



మండల పరిధి ఆరెగూడెం గ్రామపంచాయతీ పరిధిలో ప్రతి శనివారం గొర్ల మేకల మార్కెట్ నిర్వహించడం జరుగుతుందని ఆరెగూడెం సర్పంచి పాల్వంచ శేఖర్ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఉమ్మడి మాసాయిపేట వెల్దుర్తి మండలాల్లో గోర్లు మేకల పెంపకం దారులు ఎక్కువగా ఉన్నారన్నారు. గొర్ల మేకల పెంపుకుందారులు 30 కిలోమీటర్ల దూరంలో నిర్వహించే సంతలో అమ్ముకోవడానికి ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. వారి ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఆరెగూడెం గ్రామపంచాయతీ పరిసరాల్లో రహదారికి పక్కనే ఉన్న ఖాళీ స్థలములో గొర్రు మేకల మార్కెట్ ప్రతి శనివారం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గొర్రెలు మేకల పెంపకం దారులు నూతనంగా ఏర్పాటు చేసిన ఈ మార్కెట్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

బీఆర్ఎస్ నాటకాలను ప్రజలు గమనిస్తున్నారు

డీసీసీ అధ్యక్షుడు తిరుపతిరెడ్డి
నవతెలంగాణ-మెదక్



మెదక్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న నాటకాలను ప్రజలు గమనిస్తున్నారని డీసీసీ అధ్యక్షులు కంటారెడ్డి తిరుపతిరెడ్డి పేర్కొన్నారు. గురువారం మెదక్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఏడుపాయల అమ్మవారి ఆలయంలో జరిగిన ఈవో అవినీతి అక్రమలపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ఏడుపాయ ఆలయానికి ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్ రెడ్డికి ఏం సంబంధం ఉందని ప్రశ్నించారు. ఆలయ ప్రాంగణంలోని ఒక్కో షట్టర్‌కు రూ. 4 లక్షలు వసూలు చేశారనే ఆరోపణలు ఉన్నాయన్నారు. ఏడుపాయల జాతరలో దేవేందర్ రెడ్డి 15 రోజులు తిష్ట వేసి టెండర్లను ఎవరెవరికి కేటాయించాలని నిర్ణయం ఏ హోదాలో తీసుకున్నారని విమర్శించారు. అభివృద్ధి పనులు, ఇసుక రవాణా విషయంలో ఎన్నో అక్రమాలు చేశారని ఆరోపించారు. దేవేందర్ రెడ్డి ఏడుపాయల గర్భగుడిలో అమ్మవారి పాదాల చెంత ప్రమాణం చేయాలని డిమాండ్ చేశారు. ఒకే పార్టీకి చెందిన రెండు వర్గాలు సవాల్‌కు ప్రతి సవాల్ విసురుతూ నాటకాలు చేస్తున్నారన్నారు. గుమ్మడి కాయల దొంగ అంటే బుజాలు తడుముకునట్లు దేవేందర్ రెడ్డి పరిస్థితి ఉందన్నారు. బారాస పార్టీని ప్రజలు విశ్వసించే ప్రసక్తే లేదన్నారు. పీసీసీ సభ్యులు మామిళ్ళ ఆంజనేయులు, ప్రభాకర్ రెడ్డి, ఆంజనేయులు గౌడ్, శంకర్, ప్రభాకర్ గౌడ్, మహేందర్ రెడ్డితో పాటు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీఓ నవీన్ కుమార్ సేవలు అభినందనీయం

ఎంపీపీ కల్లూరి హరికృష్ణ
నవ తెలంగాణ-నర్సాపూర్



గత ఏడు సంవత్సరాల నుంచి విధుల పట్ల అంకితభావంతో పనిచేసి మండల ప్రజల మన్ననలు పొందిన ఎంపీడీఓ నవీన్ కుమార్ సేవలు ఎంతో అభినందనీయమని ఎంపీపీల ఫోరం జిల్లా అధ్యక్షులు, శివ్వంపేట ఎంపీపీ కల్లూరి హరికృష్ణ అన్నారు. శివ్వంపేటలో ఎంపీడీఓగా విధులు నిర్వహించి నల్గొండ జిల్లా నకిరేకల్ డీఆర్డీఏ ఏపీడీగా బదిలీపై వెళ్తున్న నవీన్ కుమార్‌ను గురువారం మండల పరిషత్ కార్యాలయంలో శాలువాలతో సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ హరికృష్ణ మాట్లాడుతూ మండల అభివృద్ధిలో అధికార యంత్రాంగంతో నిరంతరం సేవలందించిన ఎంపీడీఓ నవీన్ కుమార్ బదిలీ కావడం కొంత బాధగానే ఉన్నా ఉద్యోగ బాధ్యతలో బదిలీలు సహజమేనని ఆయన అన్నారు. సమర్థవంతమైన అధికారిగా పేరున్న నవీన్ కుమార్ మండలానికి చేసిన సేవలు ఎప్పటికి గుర్తుండిపోతాయని ఆయన ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి నర్సయ్య, ఎంపీఓ తిరుపతి రెడ్డి, సూపరిండెంట్ చంద్రశేఖర్, ఏపీఓ అనిల్ కుమార్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు అధ్యక్షులు లావణ్య మాధవరెడ్డి, సర్పంచులు గొల్ల చంద్రకళ శ్రీశైలం, రంగపల్లి పార్వతి సత్యం, రంగీల ఆంజనేయులు, నాయకులు చెరుకుపల్లి నర్సింహారెడ్డి, మండల ఉపాధిహామీ పీల్డ్ అసిస్టెంట్లు, సిబ్బంది పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి పేదలకు వరం

మహిళా కమిషన్ చైర్పర్సన్ సునీత రెడ్డి
నవ తెలంగాణ-నర్సాపూర్



సీఎం సహాయనిధి పేద ప్రజలకు వరం లాంటిదని మహిళా కమిషన్ చైర్పర్సన్ సునీత రెడ్డి అన్నారు. నర్సాపూర్ పట్టణంలోని ఎన్జీవోస్ కాలనీకి చెందిన సిహెచ్ సాయి కిరణ్ కు సీఎం సహాయ నిధి కింద లక్ష రూపాయలు మంజూరయ్యాయి. ఈ చెక్కును కౌన్సిలర్ రామచందర్‌కు మహిళా కమిషన్ చైర్పర్ సునీత రెడ్డి అందజేశారు. అదేవిధంగా చిలిపిచెడ్ మండల పరిధిలోని సిలం పల్లి గ్రామానికి చెందిన సాయిరాం కు రెండు లక్షల మంజూరు కాగా వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఉన్నారు.

అభివృద్ధిలో ఆదర్శవంతుడు సీఎం కేసీఆర్



ఆత్మకమిటీ డైరెక్టర్ తుక్కాపూర్ అంజనేయులు
నవతెలంగాణ-కొల్చారం

అభివృద్ధికి ఆదర్శవంతుడు సీఎం కేసీఆర్ అని ఆత్మకమిటి డైరెక్టర్ తుక్కాపూర్ అంజనేయులు అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ ప్రతి గ్రామ పంచాయతీకి రూ.15 లక్షల చొప్పున అభివృద్ధి కోసం నిధులు విడుదల చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. అదేవిధంగా ఎమ్మెల్యే మదన్ రెడ్డి సహాకారంతో రైతు పక్షపాతిగా రైతుల కోసం రుణమాఫీ, రైతు బంధు, రైతు భీమా, కళ్యాణ లక్ష్మీ, షాధీ ముభారకర్ వంటి పథకాలను ప్రవేశపెట్టిన ఘనత సీఎం కేసీఆర్ కే దక్కిందన్నారు. అంతేకాకుండా వేల కోట్ల నిధులతో మంజీరా నదిపై చెక్ డ్యాంల నిర్మాణం చారిత్రాత్మకం అన్నారు. ఏదేమైనా రాబోయే ఎన్నికల్లో మరోసారి బీఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలోకి రావడం ఖాయమన్నారు.

తునికి నల్ల పోచమ్మకు వస్తున్న ఆభరణాల తనిఖీ

నవతెలంగాణ-కౌడిపల్లి



తునికి నల్ల పోచమ్మకు వస్తున్న ఆభరణాలపై దేవదాయ శాఖ ఉమ్మడి మెదక్ జిల్లా అసిస్టెంట్ కమిషనర్ శివరాజు, ఇన్స్పెక్టర్ రంగారావులు గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఎంక్వయిరీ అనంతరం అమ్మవారికి కానుకల రూపంలో భక్తులు సమర్పిం చిన వెండి కిరీటాలు, శఠగోపురాలు, పాదాలు, బంగారం ముక్కుపుడకలు ఉన్నాయని చూపించారు. కానీ గతంలో ఇక్కడ పనిచేసిన ఈవో సార శ్రీనివాస్ హయాంలో ఎమ్మెల్యే మదన్ రెడ్డి అమ్మవారికి ఐదు తులాల బంగారు నెక్లెస్, అమ్మవారికి వచ్చిన కిలో వెండి ఆభరణాలు తమ వద్ద లేవని చెప్పారు. వాటికి సంబంధించిన రిజిస్టర్ కూడా లేదని చార్జి షీట్ కూడా లేదని చెప్పారు. ప్రస్తుత ఈవో మోహన్ రెడ్డిని అధికారులు ఎంక్వయిరీ చేయగా గతంలో ఉన్న ఈవోను వాళ్ళు పలుమార్లు అడిగినప్పటికీ ఎలాంటి స్పందన లేకపోవడంతో దేవాదాయ శాఖ కమిషనర్‌కు ఫిర్యాదు చేశామని చెప్పారు. ఎంక్వయిరీ చేసిన అధికారులు గతంలో చేసిన ఈవోపై అధికారులకు నివేదిక సమర్పిస్తామని తెలిపారు. అనంతరం ఆలయ ఈవో రిజిస్టర్ తనిఖీ చేసి అమ్మవారికి వస్తున్న కానుకలు నగదు విషయాలు అడిగి తెలుసుకున్నారు.వీరి వెంట ఆలయ ఇంచార్జ్ వెంకట్ రెడ్డి, ఆలయ చైర్మన్ గోపాల్ రెడ్డి సిబ్బంది ఉన్నారు.

ఆటోను ఢీ కొట్టిన ట్రావెల్స్ బస్



నవతెలంగాణ - నార్సింగి : మండలంలోని జాతీయ రహదారి 44పై మరో రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. గత బుధవారం జరిగిన ప్రమాదం మరువక ముందే గురువారం మరో ప్రమాదం జరిగింది. మండల పరిధి లోని జాతీయ రహదారి పై ఒక దాని వెంట ఒకటి రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. అన్ని ప్రమాదాలు వాహన చోదకుల అతి వేగం అజాగ్రత్త వల్లనే జరుగుతున్నాయి. గురువారం జరిగిన ప్రమాద వివరాలను నార్సింగి ఎస్ఐ అహ్మద్ మోహిఉద్దీన్ వెల్లడించారు. గురువారం ఉదయం 10:30 ప్రాంతంలో భిక్నూర్ గ్రామానికి చెందిన ఉప్పరి శ్రీనివాస్ (38) తన ప్యాసింజర్ ఆటో నెం %టూ17ు% 3372 లొ తూప్రాన్ బయలుదేరాడు. మార్గ మధ్యంలో నార్సింగి బస్ స్టాండ్ నుంచి 4 ప్రయాణికులను ఎక్కించుకుని వెళుతూ మండల పరిధిలోని వల్లూరు గ్రామ బస్ స్టాండ్ వద్ద ఇంకా ప్రయాణీకుల కొరకు వేచి ఉండగా, కామారెడ్డి నుంచి అన్నారం పెళ్లి వారికి ఎక్కించుకుని వెళుతున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు నెం %టూ29ుడీ% 5634 ను బస్సు డ్రైవర్ తోట బాలకిషన్ అతివేగంగా అజాగ్రత్తగా నడుపుతూ ఆటో ను వెనుక వైపు నుండి ఢీ కొట్టాడు. ఆటో ను బస్సు ఢీ కొట్టడంతో వల్ల ఆటో, డ్రైవర్, ప్రయాణీకుల తో సహా పల్టీ కొట్టింది. డ్రైవర్ తలకు గాయం కాగా, మిగతా ప్రయాణికులకు లోపలి గాయాలయ్యాయి. క్షతగాత్రులకు 108 అంబులెన్స్ లో చికిత్స కోసం రామాయంపేట ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రి కి తరలించారు. ఆటో డ్రైవర్ ఉప్పరి శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు నార్సింగి ఎస్ఐ అహ్మద్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

వర్షాకాలంలోనూ.. తాగునీటి గోస

- పరేషాన్‌లో పైతర గ్రామస్తులు
- క్షేత్రస్థాయి పరిశీలన చేయని పంచాయతీ కార్యదర్శి
- నీళ్లు పుష్కలంగా ఉన్నా పర్యవేక్షణ కరువు



నవతెలంగాణ-కొల్చారం

వర్షాకాలంలోనూ తాగునీటి గోస ప్రజలకు తప్పడం లేదు. మండలంలోని పైతర గ్రామ పంచాయతీ పరిదీలో దాదాపు 10 బోర్లు ఉన్నాయి. అందులో పుష్కలంగా నీరు ఉన్నప్పటికీ పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్, సిబ్బంది పర్యవేక్షణ లోపంతో ప్రజలకు తాగునీటిని సరఫరా చేయలేకపోతున్నారు. దీంతో గ్రామస్తులు అనునిత్యం నీటి కోసం తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. అంతేకాకుండా గ్రామ పంచాయతీ పరిధిలో పనిచేసే సిబ్బందిలో ఒకరు రాజకీయ నాయకునిగా ఉన్న పదవిలో ఉండటం గమనార్హం. ఇవన్నీ అధికారులకు తెలిసినా నోరు మెదపకుండా ఉండటం వెనుక పలు అనుమానాలకు తావిస్తోంది. ప్రభుత్వం లక్షల రూపాయలు వెచ్చించి బోరు బావులు తవ్విస్తే వాటిని నిరుపయోగంగా ఉంచుతూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఇప్పుడే ఇలా ఉంటే వేసవికాలంలో ఎలా ఉంటుందో పరిస్థితి అర్థం అవుతుంది. అధికారుల తీరుపై గ్రామస్తులు తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న పంచాయతీ అధికారుల చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. లేని యెడల ఖాళీ బిందెలతో మండల పరిషత్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరిస్తున్నారు.

మాటమీద నిలబడ్డ దేవేందర్‌రెడ్డి

- తడి బట్టలతో ఆరోపణల ఖండన



నవతెలంగాణ-పాపన్నపేట

తనపై చేసిన అవినీతి ఆరోపణలు అవాస్తవమని.. ఇచ్చిన మాటకు కట్టుబడి ఇఫ్కో డైరెక్టర్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ఇఫ్కో డైరెక్టర్ ఎం.దేవేందర్ రెడ్డి ఏడుపాయల వన దుర్గమాత సన్నిధిలో తడి బట్టలతో ఖండించారు. కొంతమంది చేసిన ఆరోపణలను సవాల్‌గా తీసుకొని దేవేందర్ రెడ్డి గురువారం ఉదయం 8 గంటలకు ఏడుపాయల చేరుకున్నారు. అనంతరం ఏడుపాయల మంజీరా నది చెక్ డ్యామ్ వద్ద నీటిలో స్నానం చేసి రాజగోపురం వద్ద ప్రతిష్టించిన వన దుర్గ మాతకు పూజలు చేశారు. అనంతరం మాట్లాడుతూ తాను నియోజకవర్గంలోగానీ, ఏడుపాయల్లోగానీ ఎలాంటి అవినీతి అక్రమాలకు పాల్పడలేదని అమ్మవారి సమక్షంలో స్పష్టం చేశారు. ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఏడుపాయలలో, బంగారం వెండి ఇతర అంశాల్లో తాను ఎలాంటి అవినీతికి పాల్పడలేదని దేవేందర్ రెడ్డి స్పష్టం చేశారు. దేవేందర్ రెడ్డి అవినీతిని నిరూపిస్తామని ప్రకటించిన నేపథ్యంలో తన నిజాయితీ నిరూపించేందుకు అమ్మవారి ముందు తడి బట్టలతో మాట్లాడుతున్నట్లు తెలిపారు. తన హయాంలో కోనాపూర్ సొసైటీని రూ.40 కోట్ల టర్నోవర్‌తో ప్రథమ స్థానంలో నిలిపానన్నారు. ఏడుపాయల బంగారం, వెండి విషయంలో వన్ పర్సెంట్ కూడా తెలియదని తెలిపారు. సీఎం ఆఫీస్ వెళ్లి మళ్లీ ఈవో ఇక్కడే ఉండేటట్లు చెప్పలేదని తెలిపారు. ఈవో ద్వారా తనకు వాటాగానీ, రూపాయి కానీ వచ్చేది కాదని స్పష్టం చేశారు. నియోజకవర్గంలో కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టి అనేక సామాజిక కార్యక్రమాలు చేశామన్నారు. 15 వేల మంది యువకులకు ఉచితంగా డ్రైవింగ్ లైసెన్స్ ఇప్పించామన్నారు. రామయంపేట, మెదక్‌లో కానిస్టేబుల్, ఎస్సై ఉద్యోగాలకు ప్రిపేర్ అవుతున్న వారికి ఆరు నెలలు లక్షలాది రూపాయలు ఖర్చుపెట్టి భోజన వసతి కల్పించామన్నారు. నియోజకవర్గంలో ఏ స్పోర్ట్స్ కార్యక్రమం జరిగిన దానిలో భాగస్వామ్యం అయ్యా అన్నారు. అమ్మవారి మీద ప్రమాణం చేసి చెపుతున్నా 60 ఏళ్ల వరకు సంపాదించిన ఆదాయం నా కుటుంబానికి, 60 ఏళ్ల తర్వాత సంపాదించింది సమాజానికి ఇవ్వాలన్న ఆలోచనతో ఉన్నానని తెలిపారు. సెప్టెంబర్ 10న తన పుట్టినరోజు నాడు తన ఆదాయాన్ని 80 శాతం సమాజానికి ఇవ్వాలని నిర్ణయించుకున్నట్లు దేవేందర్ రెడ్డి తెలిపారు.

జాతరను తలపించిన ఏడుపాయల

ఏడుపాయల వన దుర్గ మాత సన్నిధిలో గురువారం ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్ రెడ్డి అవినీతి ఆరోపణ విషయమై తడి బట్టలతో మాట్లాడతారన్న సమాచారం తెలుసుకున్న నాయకులు, కార్యకర్తలు అభిమానులు ఉదయాన్నే ఏడుపాయలకు పెద్ద ఎత్తున చేరుకున్నారు. దీంతో ఏడుపాయల పరిసర ప్రాంతాలు జనాలు, వాహనాలతో జాతరను తలపించింది. దేవేందర్ రెడ్డికి మద్దతుగా నియోజకవర్గంలోని వివిధ మండలాలు నుంచి తరలి వచ్చిన నాయకులు, కార్యకర్తలు ఏడుపాయల నుండి మెదక్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. దాదాపు 500 కారులు, 200 ద్విచక్ర వాహనాలపై నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద పెద్ద ఎత్తున ర్యాలీగా మెదక్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి తరలి వచ్చారు. జడ్పీ వైస్ పర్సన్ లావణ్య రెడ్డి, రైతు జిల్లా సమన్వయ సమితి అధ్యక్షులు సోములు, ఏడుపాయల చైర్మన్ బాల గౌడ్, రామాయంపేట, మెదక్ మున్సిపల్ చైర్మన్ జితేందర్ గౌడ్, చంద్రపాల్, మెదక్, పాపన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టి జగపతి, వెంకట్ రెడ్డి, బీరాస మండల పార్టీ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, నాయకులు మహేందర్ రెడ్డి, జితేందర్ గౌడ్, కొండల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ విఠల్ రెడ్డి సేవలు మరువలేనివి



నవ తెలంగాణ-నర్సాపూర్

సీపీఐ పార్టీ మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ చిలుముల విఠల్ రెడ్డి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి అన్నారు. గురువారం మాజీ ఎమ్మెల్యే చిలుముల విఠల్ రెడ్డి 107వ జయంతి సందర్భంగా నర్సాపూర్ పట్టణంలోని ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే మదన్ రెడ్డి, విఠల్ రెడ్డి కోడలు సుహాసిని రెడ్డి, ఏఐటీయుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏసు రత్నం, సీపీఐ పార్టీ జిల్లా కార్యదర్శి టీఎం కాలేభ్‌లు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజల కోసం నిరంతరం కృషి చేసిన నాయకుడని గుర్తు చేశారు. భూమిలేని నిరుపేదలకు భూమిని



పంచిపెట్టిన ఘనత ఎమ్మెల్యే విఠల్ రెడ్డికే దక్కిందని కొనియాడారు. ఐదు పర్యాలుగా ఎమ్మెల్యేగా ఉండి నర్సాపూర్ నియోజకవర్గ అభివృద్ధికి ఎంతగానో కృషి చేశాడని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ ఎర్రగుళ్ల రాజమణి మురళీధర్, రఘువీరారెడ్డి, అశోక్ గౌడ్, శివ కుమార్, హబీబ్ ఖాన్, మన్సూర్ వెంకట్రామిరెడ్డి, రాజు యాదవ్, పంబల్ల బిక్షపతి, నాగేష్, సుధీర్ రెడ్డి , భోగ చంద్రశేఖర్, వైస్ ఎంపీపీ వెంకట నర్సింగ్ రావు, సుదీప్ కుమార్, రామ్ చందర్ చవిటి జగదీష్ , ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ముత్యం సుదర్శన్ మాదిగ, సీపీఐ పార్టీ మండల కార్యదర్శి నందం, సంతోష తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా పిల్లుట్ల గ్రామానికి చెందిన సేవ రత్న అవార్డు గ్రహీత బండారి గంగాధర్ విట్టల్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.



నవ తెలంగాణ-నర్సాపూర్

మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ విఠల్ రెడ్డి సేవలు మరువలేనివని మహిళా కమిషన్ చైర్పర్సన్ సునీత లక్ష్మారెడ్డి అన్నారు. విఠల్ రెడ్డి జయంతిని పురస్కరించుకొని. నర్సాపూర్ పట్టణంలోని విఠల్ రెడ్డి విగ్రహానికి మహిళా కమిషన్ చైర్పర్సన్ సునీత రెడ్డి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం నర్సాపూర్ నియోజకవర్గానికి స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే ఎమ్మెల్యే విఠల్ రెడ్డి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు సత్యం గౌడ్ సూరారం నరసింహులు శ్రీనివాస్ గౌడ్ ఎల్లం రామ్ చందర్ తదితరులు ఉన్నారు.

భారత్ జోడో యాత్రకు సంఘీభావ ర్యాలీ





నవ తెలంగాణ-నర్సాపూర్

ఏఐసీసీ మాజీ అధ్యక్షులు రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడోయాత్ర ఏడాది పాటు ఘనంగా ముగిసినందున, గురువారం నర్సాపూర్ లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారత్ జోడో యాత్రకు సంఘీభావ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ నర్సాపూర్ పట్టణంలోని పార్టీ కార్యాలయం నుంచి ప్రారంభమై చిల్డ్రన్ పార్క్‌లో గల అంబేద్కర్ విగ్రహం వరకు కొనసాగింది. ఈ ర్యాలీలో జోడో యాత్రపై నినాదాలు చేస్తూ ర్యాలీని కొనసాగించి చిల్డ్రన్ పార్క్‌లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు గాలి అనిల్ కుమార్, టీపీసీసీ రాష్ట్ర నాయకులు ఆంజనేయులు గౌడ్, సోమన్న గారి రవీందర్ రెడ్డి లు మాట్లాడుతూ రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో చేపట్టిన భారత్ జోడో యాత్ర కన్యాకుమారి నుంచి ప్రారంభమై విజయవంతంగా కాశ్మీర్ వరకు కొనసాగిందన్నారు. ఈయాత్రలో ప్రజల జీవన విధానాలు వారి ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకోవడం జరిగిందన్నారు. దేశంలో ఇటువంటి భారత్ జోడయాత్ర నిర్వహించడం వల్ల కాంగ్రెస్ పార్టీకి ప్రజల నుంచి మంచి ఆదరణ లభించిందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మల్లేశం, సంఘసాని నర్సింగరావు, అశోక్, నరేష్, రాధాకృష్ణ గౌడ్, ఉదయ్, అశోక్ గౌడ్, సురేష్ నాయక్, లింగం ,దేవి సింగ్, ఆంజనేయులు గౌడ్, రషీద్, రిజ్వాన్, నందు, శ్రీశైలం యాదవ్ పాల్గొన్నారు.

నవతెలంగాణ-వెల్దుర్తి

కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో పాదయాత్ర ప్రారంభమై ఏడాది పూర్తి అయినా సందర్భంగా భారత్ జోడోయాత్రకు సంఘీభావంగా టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో గురువారం ర్యాలీ నిర్వహించారు. ఉమ్మడి మాసాయిపేట వెల్దుర్తి మండలాల్లో ఉన్న అన్ని గ్రామ పంచాయతీలోని కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి అంబేద్కర్ చౌరస్తా నుంచి ప్రధాన రహదారి గుండా బస్టాండ్ చౌరస్తా వరకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి మాట్లాడారు. తొమ్మిది సంవత్సరాలుగా మతాలను కులాలను వేరుచేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యమేలుతున్నాయన్నారు. అన్ని కులాలను మతాలను ఏకం చేసే విధంగా రాహుల్ గాంధీ కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు 136 రోజులు, 12, రాష్ట్రాల్లో, 4,081, కి. మీ. లు పాదయాత్ర చేపట్టారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్, మాసాయిపేట ఎంపీటీసీ కృష్ణారెడ్డి, సొసైటీ డైరెక్టర్ కృష్ణ గౌడ్, హనుమేష్, వెంకట్ రెడ్డి, మాసాయిపేట ఉపసర్పంచి నాగరాజు, మండల అధ్యక్షుడు శ్రీకాంత్ నాగిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మహేశ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు









నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. శ్రీ శంకర హై స్కూల్ ఆధ్వర్యంలో స్కూల్ విద్యార్థుల చేత గోపికలు శ్రీకృష్ణుని వేషధారణ వేయించి కొత్త బస్ స్టాప్ వరకు ర్యాలీగా బయలుదేరి నృత్యాలు చేశారు. ఈ నృత్యాలు గ్రామంలో పలువురుని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థుల చేత చిన్ననాటి నుంచి కళాకారులుగా తయారు చేసినట్లయితే వారి భవిష్యత్తుకు బంగారు బాట వేసినట్లు అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అజిత్, సనిత, వైస్ ప్రిన్సిపాల్ బాలమణి, హరికుమార్, సినీ , యాదగిరి, లింగం, తారా సింగ్, రజియా వాణి, దివ్య, తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ-పాపన్నపేట

మండలంలోని నార్సింగి శ్రీ సాయి స్కూల్లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. గురువారం ఉదయం నుంచి సాయంత్రం వరకు చిన్నారులు వేషధారణలతో అందరిని ఆకట్టుకున్నారు. చిన్నారులు కృష్ణుని గోపికలు వేషధారణతో అనేక నృత్యాలు, డ్యాన్సులు చేసి అందర్నీ మైమరించారు. అనంతరం కృష్ణాష్టమి సందర్భంగా పాఠశాలలో గోపాల కాలువలు నిర్వహించి ఉట్టిలను పగలగొట్టి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు పాఠశాల ప్రిన్సిపాల్ మహేష్, యాజమాన్యం భాస్కర్, నరేష్, శివ, ఉపాధ్యాయులు, వినోద్, శ్రావణి, శ్రీలత, సింధూర, రాణి, పూజిత ,రాజ్యలక్ష్మి, నవ్య, రచన ,సభ బహుమతులు అందజేశారు

నవతెలంగాణ-పాపన్నపేట

తల్లులకు బాలకృష్ణునిగా, చిన్నారులకు చిలిపి కృష్ణునిగా, స్త్రీలకు గోపిక వల్లభునిగా, ఇలా శ్రీకృష్ణుడు ప్రతి ఒక్కరి మదిలో ఒక రూపాన మదిలో వెలిశాడని శ్రీవిద్య పాఠశాల ప్రిన్సిపల్ రవీందర్ గుప్తా అన్నారు. గురువారం శ్రీకృష్ణాష్టమిని పురస్కరించుకొని శ్రీ విద్య పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్నారులు కృష్ణుని, గోపిక, వేషధారణలో చేసిన సాంస్కృతి కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. కృష్ణుని పాటలకు అనుగుణంగా కృష్ణుని వేషధారణలో ఉన్న చిన్నారులు పోటీ పడుతూ ఉట్టి కొట్టారు. కరస్పాండెంట్ నిటలాక్షప్ప, సుమన్, ఉపాధ్యాయులు కృష్ణ ఆర్గిల్, విలాస్, వనజ, రోజా, స్రవంతి, అపూర్వ, ప్రియాంక, అనురాధ, ఇందిరా, వసుంధర, నిర్మల, సుజాత, శీలా, రేణుక, జ్యోతి, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-సంగారెడ్డి

పట్టణంలోని గణేష్‌నగర్‌లోని శ్రీ మురళీ కృష్ణ ఆలయంలో గురువారం శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సుందర సత్సంగం, ఆలయ ధర్మకర్త మండలి ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. ఉదయం 7 గంటలకు అభిషేకంతో ప్రారంభమైన ఈ వేడుకలు, పుష్పార్చన, ఉట్టికొట్టడం, కృష్ణుడిని తొట్టెలలో వేయడం, సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రత్యేక పూజ, భజన కార్యక్రమాలు, అన్న ప్రసాద వితరణ కావించారు. ఈ వేడుకలలో వివిధ పార్టీల నాయకులు, ప్రముఖులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

బీఆర్ఎస్ మండల ఎస్టీ, పలు గ్రామ కమిటీల నియామకం



నవతెలంగాణ-నార్సింగి

బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మైలారం బాబు అధ్యక్షతన గ్రామ పార్టీ అధ్యక్షుడు బాషా నాయక్ ఆధ్వర్యంలో నార్సింగి మండల ఎస్టీ కమిటీ పలు గ్రామ కమిటీలను నియమించారు. మండల ఎస్టీ కమిటీ అధ్యక్షుడిగా భిక్యా నాయక్, ఉపాధ్యక్షుడిగా నేనావత్ గోపాల్ నాయక్, మాలోత్ వసురాం నాయక్‌లను ప్రధాన కార్యదర్శిగా గుగులోత్ శంకర్‌ను నియమించారు. గ్రామ యూత్ కమిటీ అధ్యక్షుడిగా జగన్ నాయక్, ఉపాధ్యక్షుడిగా సుభాష్‌లను నియమించారు. సోషల్ మీడియా అధ్యక్షుడిగా మహేష్ ఉపాధ్యక్షుడిగా గణేష్‌లను నియమించారు. ఈ సందర్భంగా బాబు, బాషాలు మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన కమిటీలకు కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. అందరూ కలిసికట్టుగా మండలంలో గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, జరగబోయే ఎన్నికలలో పార్టీ అభ్యర్థి ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డికి భారీ మెజార్టీతో గెలుపును అందివ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో బాబు, బాషా, పీఏసీఎస్ డైరెక్టర్ బిక్యా నాయక్‌లతో పాటు పార్టీ కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

10న కైవల్యప్రాప్తి పుస్తకావిష్కరణ



నవతెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేటలోని టీటీడీ కళ్యాణ మండపంలో ఈ నెల 10వ తేదిన ఉదయం 10 గంటలకు కైవల్యప్రాప్తి పుస్తకావిష్కరణ, కవి సమ్మేళనం ఏర్పాటు చేసినట్లు పుస్తక సంపాదకులు శ్రీచరణ్ సాయిదాస్, బాలసాహితీవేత్త ఉండ్రాళ్ళ రాజేశం తెలిపారు. గురువారం సిద్దిపేటలో పుస్తకావిష్కరణ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలు ఆవిష్కరించి మాట్లాడుతూ, కైవల్యప్రాప్తి పుస్తకావిష్కరణ కార్యక్రమానికి ప్రముఖ కవి డాక్టర్ లింగంపల్లి రామచంద్ర, రాపోలు సత్యనారాయణ, పల్లేరు వీరస్వామి, ఐతా చంద్రయ్య, గజవెల్లి సత్యనారాయణ తదితరులు హాజరుకానున్నారని తెలిపారు. కవి సమ్మేళనంలో కవులు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో కవులు ఎన్నవెల్లి రాజమౌళి, కేసుగారి రాములు, బస్వ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన అదనపు ఎస్పీ

నవతెలంగాణ-మద్దూరు



రానున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మండలంలోని లద్నూరు గ్రామంలో పోలింగ్ కేంద్రాన్ని సిద్దిపేట జిల్లా అదనపు ఎస్పీ మల్లారెడ్డి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ కేంద్రాలలో వసతులపై పరిశీలించినట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట చేర్యాల సిఐ సత్యనారాయణ రెడ్డి, సర్పంచ్ జీడి కంటి సుదర్శన్, ఏఎస్ఐ జిల్లా జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- అదనపు ఎస్పీ మల్లారెడ్డి



నవతెలంగాణ-మద్దూరు

పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సిద్దిపేట జిల్లా అదనపు ఎస్పి మల్లారెడ్డి సిబ్బందికి సూచించారు. మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌ను ఆయన గురువారం సందర్శించారు. పోలీస్ స్టేషన్ క్వాటర్స్, రికార్డులను ఆయన పరిశీలించారు . అనంతరం ఆయన మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన కోరారు. సిబ్బందికి ఎలాంటి సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో చేర్యాల సిఐ సత్యనారాయణ రెడ్డి, ఏఎస్ఐలు విజయకుమార్, జిల్లా జగదీష్, తదితరులు పాల్గొన్నారు

ఘనంగా శ్రావణ మహోత్సవం

నవతెలంగాణ-మర్కుక్



మండలంలోని గణేష్‌పల్లి శివారులో గల లక్ష్మీ నరసింహస్వామి కల్యాణ మహోత్సవం లో భాగంగా గురువారం ఉదయం సుప్రభాతసేవ, స్వామి వారికి పంచామృత అభిషేకం, ఆరాధన, మంటపారాధన, అగ్ని ప్రతిష్టాద (హెూమము) ఆవాహిత దేవతా హెూమాలు, మూల మంత్రి పావనములు, స్వామి వారికి రాజభోగము, హారతి, మంత్రపుష్పము, తీర్ధ ప్రసాద వితరణ.అనంతరం సాత్రవిధ వేద పారాయణం, శివుడికి మహాన్యాసపూర్వక ఏకధార రుద్రాభిషేకము నామ పారాయణము, హెూమము తదుపరి ఏకాంత సేవ, భజన కార్యక్రమములను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు మోహన్ పంతులు, భక్తులు, తదితరులున్నారు.

ఐఓసీ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-దుబ్బాక

దుబ్బాక పురపాలిక పరిధిలో నాలుగు ఎకరాల విస్తీర్ణంలో రూ.17 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ ఆఫీసర్స్ కాంప్లెక్స్ (ఐఓసీ) పనులను దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు గురువారం పరిశీలించారు. ఈ నెల 11న ప్రారంభించేందుకు సిద్ధం చేస్తున్న సందర్భంగా ఐఓసీలో మిగిలి ఉన్న పనులు జరుగుతున్న తీరును పిఆర్ ఏఈ రిజ్వాన్ , కాంట్రాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ప్రారంభానికల్లా అన్ని పనులు వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట కౌన్సిలర్ మట్ట మల్లారెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకులు కిష్టమ్మగారి సుభాష్ రెడ్డి,పలురున్నారు

రాష్ట్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- కాంగ్రెస్ పార్టీ మహిళ విభాగం కోఆర్డినేటర్ షాహీన్



నవతెలంగాణ-సిద్దిపేట

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్న వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగంపై ఉందని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం కోఆర్డినేటర్ షాహీన్ అన్నారు. పట్టణంలో గురువారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం నాయకులు, కార్యకర్తలతో షాహీన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హయాంలో ప్రవేశపెట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వివరించాలన్నారు. వచ్చే ఎన్నికల సందర్భంగా ప్రతి గడపగడపకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ వల్లే తెలంగాణ ఏర్పాటు అయిందని తెలుపాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు బాగుండాలని సోనియాగాంధీ తెలంగాణ ఏర్పాటు చేస్తే, రాష్ట్రాన్ని సీఎం కేసీఆర్ భ్రష్టు పట్టించారని అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు దరిపల్లి చంద్రం, అబ్బర్వర్లు రెజీనా, శాంతమ్మ ముద్దం లక్ష్మి. ప్రణవి, నరసవ్వ, సప్న, తదితరులు పాల్గొన్నారు.

గ్రామసభ నిర్వాణ

నవతెలంగాణ- గజ్వేల్



ఏటిగడ్డ కిష్టాపూర్ గ్రామపంచాయతీ వద్ద సర్పంచ్ దామరంచ ప్రతాప రెడ్డి అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. గ్రామంలోని సమస్యలపై చర్చించడం జరిగింది. సమస్యలు ప్యాకేజీ రాని వారి గురించి ఓపెన్ ప్లాట్స్ డాక్యుమెంట్స్ రాని వారి గురించి ఇంకా ఇతర విషయాల గురించి చర్చించారు. ప్యాకేజీ రానివారు ప్యాకేజీ వచ్చి డాక్యుమెంట్ ఓపెన్ ప్లాట్స్ డాక్యుమెంట్ రానివారు ఆధార్ కార్డ్ రేషన్ కార్డ్ ఇంతకుముందు గ్రామంలో ఇచ్చిన సర్టిఫికెట్ సర్పంచ్‌కు ఇవ్వాలన్నారు.

సైక్లింగ్ అకాడమీకి హుస్నాబాద్ విద్యార్థుల ఎంపిక

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీ వెల్డోడ్రంలో గల సైకిలింగ్ అకాడమీకి హుస్నాబాద్ ప్రాంత విద్యార్థులు ఎనిమిది మంది ఎంపికైనట్లు జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు బండారుపల్లి శ్రీనివాసులు, జంగపల్లి వెంకట నర్సయ్య తెలిపారు. ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన సైక్లింగ్ లో జస్వంత్, మాలోతు కళ్యాణ్ రామ్, నార్లపురం రఘు వంశీ, సాత్విక్, శర్వానంద్, శివతేజ సూరంపల్లి అమిత్ కుమార్, నవదీప్ అత్యంత ప్రతిభ కనబరిచి ఎంపికైనట్లు పేర్కొన్నారు. ఎంపికైన విద్యార్థులకు వారం రోజులపాటు ప్రాథమిక శిక్షణలు నిర్వహిస్తామన్నారు.

విద్యార్థుల ఎంపిక పట్ల హర్షం

ఎంపికైన క్రీడాకారులను సిద్దిపేట జిల్లా సైకిలింగ్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాసులుతో పాటు పలువురు అభినందించారు. క్రీడల అభివృద్ధి అధికారి నాగేందర్, స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ పాల సాయిరాం, పాఠశాలల క్రీడా సమాఖ్య కార్యదర్శి రామేశ్వర్ రెడ్డి, క్రీడా సంఘాల బాధ్యులు, అక్కన్నపేట ఎంపీపీ మాలోతు లక్ష్మీ బీలు నాయక్, జడ్పిటిసి భూక్యమంగా శ్రీనివాస్‌లు విద్యార్థుల ఎంపిక పట్ల హర్ష వ్యక్తం చేశారు.

భారత్ జోడో యాత్రతో బీజేపీలో వణుకు

- రాహుల్ గాంధీకి మద్దతుగా హుస్నాబాద్‌లో ర్యాలీ
- మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

దేశ సమైక్యత కోసం రాహుల్ గాంధీ కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు చేపట్టిన భారత్ జోడో యాత్రతో బీజేపీలో వణుకు పుట్టిందని కరీంనగర్ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ అన్నారు. గురువారం హుస్నాబాద్ పట్టణంలో రాహుల్ గాంధీ చేపట్టిన జోడో యాత్ర సంవత్సరం పూర్తి కావడంతో మద్దతుగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దేశంలోని ప్రజాస్వామిక సంస్థలను నిర్వీర్యం చేస్తూ ప్రజల మధ్య విద్వేషాలను కల్పిస్తుందన్నారు. ఈ దేశాన్ని రక్షించుకోవాలని, ఐక్యమత్యంతో ప్రజలను చైతన్యవంతులను చేయాలని, బీజేపీకి వ్యతిరేకంగా నఫ్రత్ చోడో భారత్ జోడో అనే నినాదంతో కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు రాహుల్ గాంధీ పాదయాత్ర చేపట్టారన్నారు. బీజేపీ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఆ పార్టీ వాట్సప్ యూనివర్సిటీ రాహుల్ గాంధీ అసమర్థుడిగా చూపించే ప్రయత్నం చేసిందన్నారు. నరేంద్ర మోడీ, అమిత్ షా అనే ఇద్దరు ఆదాని, అంబానీ అనే మరో ఇద్దరు గుజరాతీయులకు ఈ దేశాన్ని దోచిపెడుతున్నారని విమర్శించారు. హిమాచల్ ప్రదేశ్, కర్నాటక తరహ కాంగ్రెస్ పునర్ వైభవం తెలంగాణలోనూ పునరావృతం కాబోతుందన్నారు. బీజేపీ నుంచి ఈ దేశాన్ని కాపాడుకోవడానికి ప్రతిపక్ష పార్టీలన్నీ ఏకమై ఇండియా కూటమిగా ఏర్పడితే నేడు నరేంద్ర మోడీ ఆ పేరు వినడానికే భయపడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అలిగి రెడ్డి ప్రవీణ్ రెడ్డి, కెడం లింగమూర్తి, బొలిశెట్టి శివయ్య, బంక చందు, వెన్న రాజు, బొంగొని శ్రీనివాస్, కాశ బోయిన రవి, బండి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడం ఖాయం

- కాంగ్రెస్ జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు డాక్టర్ సూర్యవర్మ



నవతెలంగాణ-సిద్దిపేట

రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రకు కాంగ్రెస్ పార్టీకి ప్రజల నుంచి మంచి స్పందన వచ్చిందని, కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడం ఖాయమని కాంగ్రెస్ జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు డాక్టర్ సూర్యవర్మ అన్నారు. కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు145 రోజులు, 12 రాష్ట్రాలు, 2 కేంద్ర పాలిత ప్రాంతాలు 4081 కిలోమీటర్ల భారత్ జోడో యాత్ర చేపట్టి ఏడాది పూర్తయిన సందర్భంగా గురువారం ఏర్పాటు చేసిన విదకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు, ప్రజలపై బీజేపీ ప్రభుత్వానికి ఉన్న ద్వేషాన్ని బట్టబయలు చేసేందుకు రాహుల్ గాంధీ పాదయాత్ర చేశారన్నారు. పాదయాత్ర నుంచి స్ఫూర్తి పొందిన మేము ఖచ్చితంగా దేశ ప్రజల కోసం పని చేస్తామని, రాష్ట్రంలో, కేంద్రంలో ఖచ్చితంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ ప్రభుత్వాలు మతం, కులాల ప్రాతిపదికన దేశవ్యాప్తంగా విద్వేషాలను ఎలా వ్యాప్తి చేస్తున్నాయో ప్రజలు గమనిస్తున్నారన్నారు. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని, రాష్ట్రంలోనూ, కేంద్రంలోనూ కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువస్తారన్నారు. మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అర్షద్ హుస్సేన్, డీసీసీ ప్రధాన కార్యదర్శి మున్నా, డీసీసీ ఓబీసీ సెల్ ప్రధాన కార్యదర్శి జంగోని శ్రీనివాస్, సీతాబాలు, డీసీసీ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి మోతే కుమార్, డీసీసీ ఓబీసీ సెల్ కార్యదర్శి జంగేటి బాల్‌రాజ్ , సిరాజ్, రూరల్ ఎస్సీ సెల్ మాజీ చైర్మన్ రమేష్, నాయకులు రాజు, క్రాంతి, జిత్తు పాల్గొన్నారు.

సామాజిక పరివర్తన పాదయాత్రను విజయవంతం చేయాలి

- బామ్ సెఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.నాంపల్లి



నవతెలంగాణ-మిరుదొడ్డి

డీబీఎఫ్, బామ్ సేఫ్,దళిత బహుజన, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 10 వ తేదీ నుంచి 29 వరకు సామాజిక పరివర్తన పాదయాత్రను దుబ్బాక నియోజకవర్గంలో చేపట్టడం జరుగుతుందని బామ్ సెఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.నాంపల్లి డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్ అన్నారు. గురువారం భూంపల్లి అక్బర్‌పేట మండలం జంగపల్లి, వీరారెడ్డి పల్లి, ఖాజీపూర్, భూంపల్లి, గ్రామాల్లో పాదయాత్రపై ప్రచారం చేశారు. ఈ సందర్భంగా నాంపల్లి మాట్లాడుతూ భామ్ సేఫ్ కేంద్ర కమిటి సభ్యులు డాక్టర్ కుమార్, శంకర్‌ల అధ్వర్యంలో ఈ నెల 10న రాయపోల్ మండలం బేగంపేటలో పాదయాత్రను ప్రారంభిస్తామని తెలిపారు. బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం, హక్కులు, చట్టాలు ముఖ్యంగా ఓటు హక్కు వంటి సామాజిక అంశాలు, ప్రభుత్వ పథకాలు వంటి అంశాలపై ప్రజలకు అవగాహన, చైతన్యం కల్పించేందుకు సామాజిక పరివర్తన పాదయాత్ర దుబ్బాక నియోజకవర్గంలో చేపట్టడం జరుగుతుందన్నారు. సెంటర్ ఫర్ దళిత్ స్టడీస్ చైర్మన్, సీనియర్ జర్నలిస్ట్ మల్లెపల్లి లక్ష్మయ్య ముఖ్య అతిథిగా హాజరై పాదయాత్రను ప్రారంభిస్తారన్నారు. ఈ పాదయాత్రలో భాగంగా గ్రామాలలో ప్రజా సమస్యలు, రైతులు, కూలీలు, విద్యార్థులు, ఉద్యోగులు, మహిళలు వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరించాలని ప్రభుత్వం డిమాండ్ చేయడం జరుగుతుందన్నారు. అలాగే గ్రామాలలో అంగన్వాడి కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలు, గురుకుల హాస్టళ్లను సందర్శించి విద్యార్థుల సమస్యలను, సౌకర్యాలను పరిశీలించడం జరుగుతుందన్నారు. సామాజిక పరివర్తన పాదయాత్ర దుబ్బాక నియోజకవర్గంలోని అన్ని మండలాలలో చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ పాదయాత్రకు దళిత బహుజన, ప్రజా సంఘాలు, కార్మిక సంఘాలు, విద్యార్థి సంఘాలు, జర్నలిస్టు సంఘాలు, ఉపాధ్యాయ ఉద్యోగ సంఘాలు అన్ని వర్గాల మద్దతిస్తూ సహకారం అందించి విజయవంతం చేయడానికి సహకరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మిద్దె రాములు, దాసు, బాలకృష్ణ, పర్శరాములు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సరిహద్దు పోలీసులతో హుస్నాబాద్ ఏసిపి సమావేశం

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



హుస్నాబాద్ ఇతర జిల్లాల సరిహద్దు పోలీస్ అధికారులతో గురువారం హుస్నాబాద్ ఏసీపి సతీష్ సర్కిల్ కార్యాలయంలో సమన్వయ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసిపి సతీష్ మాట్లాడుతూ హుస్నాబాద్ బార్డర్ పోలీస్ స్టేషన్ కరీంనగర్, వరంగల్, జిల్లాకు చెందిన అధికారులు ఎప్పటికప్పుడు ఏదైనా సంఘటన జరిగితే సమాచారం అందించాలని సూచించారు. రాబోవు ఎన్నికల సందర్భంగా బార్డర్ చెక్‌పోస్టులు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ప్రతి సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకోవాలని సూచించారు. సరిహద్దు ప్రాంతాల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా చూడాలన్నారు. కరీంనగర్, సిద్దిపేట, వరంగల్, జనగామ జిల్లాలోని సరిహద్దు ప్రాంతాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించారు. అదే విధంగా మద్యం, నగదు సరఫరా నియంత్రణ కోసం చేపట్టాల్సిన చర్యలపై ప్రత్యేకంగా చర్చించారు. సరిహద్దు ప్రాంతాల్లోని ప్రవేశ, నిష్క్రమణ మార్గాల్లో చెక్ పోస్టులను ఏర్పాటు చేసి పకడ్బందీగా తనిఖీలు చేపట్టాలన్నారు. అన్ని జిల్లాల పోలీసులు వాట్సప్ గ్రూపు ఏర్పాటు చేసి సంబంధిత పోలీసు అధికారులు సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో హుజురాబాద్ ఏసిపి జీవన్ రెడ్డి, సిఐలు హుస్నాబాద్ కిరణ్, ఎల్ఎండి ఇంద్రసేనా రెడ్డి, హుజురాబాద్ రూరల్ సంతోష్, ఎల్కతుర్తి సిఐ ప్రవీణ్, ఎస్ఐలు హుస్నాబాద్ మహేష్, కోహెడ తిరుపతి, అక్కన్నపేట వివేక్, చిగురుమామిడి ,సైదాపూర్, వంగర, ముల్కనూర్, ఎల్కతుర్తి, వేలేరు ఎస్సైలు పాల్గొన్నారు.

చిట్యాల, గుర్జకుంట గ్రామాల మధ్య ఉన్న వాగుపై హైలెవెల్ బ్రిడ్జి నిర్మించాలి

నవతెలంగాణ-చేర్యాల



చేర్యాల మండల పరిధిలోని చిట్యాల, గుర్జకుంట గ్రామాల మధ్య ఉన్న వాగుపై హైలెవెల్ బ్రిడ్జిని వెంటనే నిర్మించాలని చిట్యాల సర్పంచ్ ఎర్రబెల్లి రామ్మోహన్ రావు ప్రభుత్వాన్ని కోరారు. వర్షాలకు వాగులో ప్రవహిస్తున్న నీటిని గ్రామస్తులతో కలిసి సర్పంచ్ గురువారం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత 75 సంవత్సరాల నుంచి ప్రతి సంవత్సరం వర్షాకాలంలో వాగు ఉధృతంగా ప్రవహిస్తుందని, ఉధృతంగా ప్రవహిస్తున్న సమయంలో వాగుదాటి ఇతర గ్రామాలకు వెళ్లాలంటే అత్యంత ప్రమాదకర పరిస్థితుల్లో ప్రజలు వెళ్లాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తంచేశారు. వాగుకు అవతలి వైపున చిట్యాల గ్రామానికి చెందిన డంపింగ్ యార్డ్, స్మశాన వాటిక ఉండడంతో అక్కడికి వెళ్లాలంటే సుమారు 15 కిలోమీటర్లు ప్రయాణించి వెళ్లాల్సి వస్తుందని తెలిపారు. వాగుపై బ్రిడ్జి నిర్మాణం కోసం రూ.6 కోట్ల నిధులు మంజూరైనప్పటికీ ఇప్పటివరకు బ్రిడ్జి నిర్మించకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, జిల్లా మంత్రి హరీష్ రావు, ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి చొరవ తీసుకుని వెంటనే బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని సర్పంచ్ డిమాండ్ చేశారు.

నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా ముందుకు

- గిరిజన తండాల రోడ్లకు రూ.31.58 కోట్లు
- హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ కుమార్

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



హుస్నాబాద్ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకుగాను ముందుకు వెళ్తున్నామని హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ అన్నారు. గురువారం విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే సతీష్ కుమార్ మాట్లాడుతూ హుస్నాబాద్ నియోజకవర్గానికి రాష్ట్ర గిరిజన అభివృద్ధి సంస్థ ద్వారా రోడ్ల నిర్మాణం కోసం రూ .31.58 కోట్లు మంజూరు అయినట్లు తెలిపారు. రాష్ట్రంలో గిరిజన తండాలను ప్రత్యేక గ్రామపంచా యతీలుగా చేసుకున్నా మన్నారు. అలాగే తండాలలో మౌలిక సదుపాయాల కోసం అత్యధికనిధులు కేటాయించి గిరిజనులఆత్మగౌర వాన్ని పెంచిన నాయకుడు సీఎం కేసీఆర్ అని కొనియాడారు. గిరిజనుల కోసం అనేక సంక్షేమ పథకాలు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. గిరిజన తండాలకు నిధులు కేటాయించిన గిరిజన సంక్షేమ మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, మంత్రులు కేటీఆర్, తన్నీరు హరీష్ రావు, ఎర్రబెల్లి దయాకర్ రావులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ స్టేషన్ల పరిశీలన

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్



త్వరలో జరగబోయే సాధారణ ఎన్నికల నేపథ్యంలో గజ్వేల్ డివిజన్ స్థాయిలో పోలింగ్ స్టేషన్‌లను పరిశీలించామని గజ్వేల్ ఏసీపీ ఎం.రమేష్ అన్నారు. గురువారం డివిజన్ పరిధిలోని పలు పోలింగ్ స్టేషన్లను గజ్వేల్ సిఐ జాన్ రెడ్డితో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు ముందస్తుగా పర్యవేక్షణ చేశామన్నారు. డివిజన్ పరిధిలోని అన్ని పోలింగ్ స్టేషన్ పరిశీలించడం జరుగుతుందన్నారు. 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు ఓటర్ నమోదు చేసుకోవాలన్నారు. పోలీస్ భద్రత పటిష్టంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గజ్వేల్ డివిజన్ పూర్తిగా సీసీ కెమెరాల నిఘాలో ఉందన్నారు. పోలీస్ భద్రత దృష్ట ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

సమాజంలో ప్రజలను చైతన్యం చేసేది విలేకర్లు



- అలయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ సోమ వనజ

నవతెలంగాణ-సిద్దిపేట

సమాజంలో ప్రజలను చైతన్యం చేసేది విలేకర్లు అని అలయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ సోమ వనజ అన్నారు. జర్నలిస్టు డే దినోత్సవ సందర్భంగా గురువారం మిత్ర అలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలో జరిగే ఏ రకమైన సేవలు అయినా ప్రజల దృష్టికి తీసుకువచ్చేది పాత్రికేయులేనని, అలయన్స్ క్లబ్ చేస్తున్న సేవలను కూడా వారు పత్రికల ద్వారా ప్రజలకు అందజేయడం సంతోషకరమన్నారు. ఇప్పటివరకు ఎనిమిది మంది నిరుపేదలకు వివాహాలు చేశామని, నిరుపేద విద్యార్థులకు ఆర్థికంగా సహకారం అందించామని తెలిపారు.అలయన్స్ క్లబ్ ప్రతినిధులు అంతర్జాతీయ కమిటీ చైర్మన్ అంజయ్య, మాజీ గవర్నర్ రాజేశ్వరరెడ్డి, వైస్ గవర్నర్లు బాలచంద్రం, శివకుమార్, రాంచంద్రం, సత్యనారాయణ, మల్లేశం, శంకరయ్య పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లను పూర్తి చేయాలి

- హుస్నాబాద్ ఆర్డీఓ బెన్ శలోమ్

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



హుస్నాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం మూడు జిల్లాల పరిధిలో ఉందని, ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లను పూర్తి చేయాలని పోలీస్, తహసిల్దార్‌ను ఆదేశించారు. గురువారం హుస్నాబాద్ మున్సిపల్ కార్యాలయంలో కరీంనగర్, వరంగల్, సిద్దిపేట జిల్లాల ఏసీపీలు, సిఐలు, ఎన్నికల అధికారులతో సమావేశం నిర్వహించారు. హుస్నాబాద్ మూడు జిల్లాల పరిధిలో ఉండటాన్ని ప్రత్యేకంగా చూడాలన్నారు. పోలింగ్ స్టేషన్ల యొక్క రూట్ మ్యాప్, సమస్యాత్మకమైన పోలింగ్ స్టేషన్‌లను గుర్తించాలన్నారు. ఎన్నికల నిర్వహణలో ఏలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేటట్లు చూడాలన్నారు. ఎన్నికలకు కావలసిన ఏర్పాట్లను పకడ్బందీగా అమలు చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ నియోజకవర్గంలోని ఏసీపీలు, సిఐలు, ఎస్ఐలు, తహసిల్దార్లు పాల్గొన్నారు.

కస్తూర్బా గాంధీ పాఠశాలలో ఘనంగా కృష్ణాష్టమి

నవతెలంగాణ-మద్దూరు



మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో కృష్ణాష్టమి సందర్భంగా విద్యార్థినిలతో కృష్ణాష్టమి వేడుకలను ఎస్ఓ స్వప్న ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు శ్రీకృష్ణ గోపిక వేషాధారణలతో విద్యార్థులు అలరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులున్నారు.

కొరివి క్రిష్ణస్వామి ముదిరాజ్ 130వ జయంతి

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

తెలంగాణలో ముదిరాజు కోసం పోరాడిన వ్యక్తి మన కొరవికృష్ణ స్వామి ముదిరాజ్ అని గజ్వేల్ ముదిరాజ్ సంఘం నాయకులు రొట్టెల శ్రీనివాస్, గుంటుకు శ్రీనివాస్‌లు అన్నారు. గురువారం హైదరాబాద్ నగర తొలి మేయర్ శ్రీ కొరివి క్రిష్ణస్వామి ముదిరాజ్ 130వ జయంతిగజ్వేల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో ముదిరాజుల కోసం పోరాడిన వ్యక్తి కొరవి కృష్ణ ముదిరాజ్ అన్నారు. తాను చేసిన సేవలు మరువలేనివని, బ్రిటిష్ కాలం నుంచే ముదిరాజుల ఐక్యతకు పాటుపడ్డ వ్యక్తి అని పేర్కొన్నారు. కృష్ణ స్వామి ముదిరాజ్ అతని జయంతిని గజ్వేల్ నియోజకవర్గం ముదిరాజులు నిర్వహించడం జరిగిందన్నారు. అనంతరం నియోజకవర్గ పరిధిలో కొరివి కృష్ణ స్వామి సేవ సమితి మండల కమిటీని ఎన్నుకున్నారు. గజ్వేల్ మండల కమిటీ అధ్యక్షుడిగా గొడుగు కరుణాకర్, మర్కుక్ మండల అధ్యక్షుడుగా చింతకాయల శ్రీనివాస్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కొరివి కృష్ణ స్వామి గజ్వేల్ నియోజకవర్గం ఇంచార్జ్ జి నాగేష్, యూత్ ప్రెసిడెంట్ రిప్పల స్వామి, మర్కంటి పోశయ్య, నాచారం గుట్ట డైరెక్టర్ చింతశ్రీను, కొట్టాల శ్రీను,రవీందర్, రమేష్, బాకీ శ్రీను, ములుగు మండలం గుమ్మడి యాదగిరి, మార్కుక్ మండలం అధ్యక్షులు కుంట సత్యం, పోయిల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవపూర్ మండల కేంద్రంలోని పండుగ సాయన్న విగ్రహం వద్ద ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు రాగుల రాజు ఆధ్వర్యంలో కొరివి కృష్ణ స్వామి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిరాజ్ సంఘం ఐక్యమత్యం అభివృద్ధి కోసం కొరివి కృష్ణస్వామి ఎంతో కృషి చేశారని తెలిపారు. ఆయన అడుగుజాడల్లో నడుస్తూ సంఘమభివృద్ధి కోసం తమ వంతు కృషి చేస్తామన్నారు. రాబోయే రోజుల్లో రాజకీయంగా ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా మండల అధ్యక్షురాలు జయమ్మ మండల ముఖ్య సలహాదారుడు రిపోర్టర్ బలరాం ముదిరాజ్ యూత్ విభాగం మండల ప్రధాన కార్యదర్శి బాలకిషన్ ముదిరాజ్ సంఘం గ్రామ అధ్యక్షులు బాలయ్య ముదిరాజ్ నరేష్





ముదిరాజ్ సుధాకర్ ముదిరాజ్ సంఘం నాయకులు పుల్లయ్య మంద భూమయ్య బిమరి కిష్టయ్య చెక్కల రమేష్ రాగుల బాలనర్సయ్య యూత్ గ్రామ అధ్యక్షుడు రాగుల శ్రీకాంత్ ముదిరాజ్ నాయకులు ఐలయ్య ముదిరాజ్ సత్య ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

5

నవతెలంగాణ

మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

శుక్రవారం | సెప్టెంబర్ 08 2023 | www.navatelangana.com

వాసవీ క్లబ్ పలు సేవా కార్యక్రమాలు



నవతెలంగాణ - సిద్దిపేట

గడ్డం సృజన- రాజేష్ వివాహ వార్షికోత్సవ సందర్భంగా వారి సహకారంతో నిరుపేద మహిళలకు బియ్యం, కిరాణా సామాగ్రి అందజేసినట్లు వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్ గంప కృష్ణమూర్తి తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ అభిలయ వివాహానికి పుస్తె, మెట్టెలు, చీర గాజులు, బూరుగు సంతోషి పుట్టినరోజు సందర్భంగా బూరుగు వేణు సహకారంతో గవర్నమెంట్ హాస్పిటల్ వద్ద అన్నదానం, రాజ్ పురోహిత్ సావిత్రి దేవి -లలిత్ కుమార్ ల సహకారంతో స్వాతి వివాహానికి పుస్తె, మట్టెలు, చీర బహుకరించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షుడు చింత రాజేంద్రప్రసాద్, వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు తొడుపునూరి కృష్ణవేణి, వాసవి యూత్ క్లబ్ అధ్యక్షుడు అర్వపల్లి హరికిరణ్, కార్యదర్శి చకిలం రవి, కోశాధికారి బూరుగు వేణుగోపాల్, పీఆర్వో అయిత శంకర్, బుక్క శివ పాల్గొన్నారు.

సామాజ దిశా నిర్దేశకులు ఉపాధ్యాయులు



నవతెలంగాణ-సిద్దిపేట

సమాజ దిశా నిర్దేశకులు ఉపాధ్యాయులని లయన్స్ క్లబ్ పాస్ట్ గవర్నర్ మండల శ్రీనివాస్ అన్నారు. సిద్దిపేట స్ఫూర్తి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక ఇంటిగ్రేటెడ్ హాస్టల్ లో గురువారం ఉపాధ్యాయుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా లయన్ మామిడాల శ్రీనివాస్ మాట్లాడుతూ ఏ వృత్తిలో ప్రావీణ్యం పొందిన అందుకు అవసరమైన నైపుణ్యాన్ని ఉపాధ్యాయుల ద్వారానే పొందుతారని అన్నారు. ఉపాధ్యాయులు నిత్య విద్యార్థులేనని, ప్రతిరోజు కొత్త అంశాన్ని తెలుసుకొని విద్యార్థులకు బోధించడం తప్పనిసరి అని అన్నారు. ఉపాధ్యాయులు భగవంతయ్య, ముంద్రాతి రమేష్, సత్యనారాయణ రెడ్డి, పాసికంటి తిరుపతి, వీరబత్తిని శ్రీనివాస్, శారద ప్రసాద్, ఎన్ మధుసూదన్ రెడ్డి, ఆర్ రవీందర్, శ్రీనివాస రెడ్డి, మల్లేశంలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో లయన్ సత్యనారాయణ, కోశాధికారి రాజు, మామిడాల సత్యానంద్, పి.ఆర్.ఓ.చరణ్, యం.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ చర్చకు రమ్మంటే పారిపోయిన పిరికిపంద

- చైర్మన్ పదవి ముసుగులో అవినీతికి పాల్పడడం సిగ్గుచేటు
- నీవు చేసిన అవినీతి చిట్టా ప్రజలకు వివరిస్తా
- ఎప్పుడైనా.. ఎక్కడైనా చర్చకు సిద్ధం
- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు సనాది భాస్కర్



నవతెలంగాణ-కొమురవెల్లి

'ఆలయ చైర్మన్ చేసిన అవినీతిపై గతంలోనే గంగరేగు చెట్టు కింది బహిరంగ చర్చకు రమ్మంటే పారిపోయిన పిరికిపంద.. ఆలయ చైర్మన్. సీపీఐ(ఎం)ను విమర్శించే నైతిక విలువలు చైర్మన్‌కు లేవు' అని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు సనాది భాస్కర్ అన్నారు. గురువారం కొమురవెల్లిలోని సీపీఎం కార్యాలయంలో భాస్కర్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 'ఆలయ చైర్మన్ పదవి హోదాలో నీవు చేసిన అవినీతి బాగోతాలు అన్నీ ఇన్ని కావు. ప్రస్తుతానికి కొన్ని వివరిస్తున్నా తెలుసుకో' అని అన్నారు. గుట్టపై ఎల్లమ్మ ఆలయం వద్ద పాకశాల నిర్మిస్తానని హైదరాబాద్‌కు చెందిన ఓ యాదవ భక్తుడి దగ్గర రూ.5 లక్షలు తీసుకున్నాడని ఆరోపించారు. ఆలయ నిధుల నుండి ధర్మకర్తలకు బట్టలు పెట్టాలని రూ.48 వేలు తీసుకొని ఏ ధర్మకర్తకు బట్టలు ఇప్పించావో సమాధానం చెప్పాలన్నారు. చైర్మన్ పాత బుకింగ్ కార్యాలయం డిస్మెంటల్ చేసిన సలాక పైసలు రూ.20 వేలు ఇప్పటివరకు ఆలయ బ్యాంకు ఖాతాలో జమ చేయలేదన్నారు. 'చైర్మన్ అలవెన్స్ కింద నెలకు రూ.15 వేలు తీసుకొని ఒక్క రూపాయి కూడా భక్తుల చేత డిపాజిట్ చేయించని అసమర్థుడవు నీవు. చైర్మన్ మాటలు చూస్తే దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంది' అని అన్నారు. 'నీ పదవి కాలంలో మల్లన్న ఖజానాకు ఒక్క రూపాయి కూడా జమ చేయకుండా గతంలో ఉన్న ఈవోలు చేసిన ఫిక్స్‌డ్ డిపాజిట్లు కోట్ల రూపాయలను విడిపించి ఒక్క వసతి గృహాన్ని అందుబాటులోనికి తేలేని అసమర్థ చైర్మన్‌వని విమర్శించారు. మల్లన్న ఆలయ భూమిని రెండు ఎకరాలు కేజీబీవీకి ధారాదత్తం చేసి మల్లన్నకు రూ.3 కోట్ల నష్టం చేసిన ఘనుడవు నీవు.. నీతి వాక్యాలు మాట్లాడుతున్నావా. భక్తులు కానుకలుగా వేసిన ఆలయ సొమ్మును కోట్ల రూపాయలను ఖర్చుపెట్టి కాంట్రాక్టర్ల వద్ద నీవు కమిషన్లకు కక్కుర్తి పడితే నాసిరకంగా నిర్మాణాలు చేస్తున్నారు. ఇటీవల ప్రసాదాల విక్రయశాల గోడల పగుళ్లే నీ నీతి నిజాయితీకి నిలువుటద్దం. ఆలయ అధికారుల చేత రెండు లక్షల రూపాయల దొంగ బిల్లు పెట్టించి ఓ అధికారికి ఇచ్చి నీ సొంత పనులు చేయించుకున్న సంగతి అందరికీ తెలుసు. గతంలో డైరెక్టర్ పదవి ఇప్పిస్తానని హైదరాబాద్ కు చెందిన ఓ యాదవ సామాజిక వ్యక్తి నుండి నీవు వాడే కారుకు రూ.80 వేల డెకరేషన్‌తో పాటు కుటుంబ సభ్యులకు రూ.50 వేలు ఫోన్ పే చేయించుకున్న నీతిమంతుడవు నీవు. ఔట్సోర్సింగ్ ఉద్యోగం ఇప్పిస్తానని ఎందరి వద్ద ఎన్ని డబ్బులు తీసుకున్నావో లెక్కలతో సహా ఉన్నాయి. ఉద్యోగం ఇప్పించకపోయిన ఓ వ్యక్తి ఇచ్చిన లక్ష రూపాయలు నీ దగ్గర లేవా సమాధానం చెప్పాలి. దాసారం గుట్టను ఆలయానికి కొనుగోలు చేయాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేసినా... చైర్మన్ సొంత లబ్ది కోసం మల్లన్నకే అన్యాయం చేశాడు. ప్రసాదాల ముడి సరుకులు సప్లై చేసే హైదరాబాద్ కాంట్రాక్టర్ వద్ద లక్ష రూపాయల కమీషన్ తీసుకున్నది నిజం కాదా? క్యూ లైన్ల భూ నిర్వాసితుల వద్ద ఎంత లాలూచి పడ్డావో ప్రజలందరికీ తెలుసు. నీవు కట్టే ఇల్లుకు 55 గదులకు కాంట్రాక్టర్‌ను బెదిరించి సిమెంట్ ఇసుక సలాక తెచ్చుకున్న సంగతి ఊరంతా తెలుసు. పై తప్పులన్నీ చేసిన చైర్మన్ సీపీఐ(ఎం)ను విమర్శించడం సిగ్గుచేటు. మేము చేసిన వ్యాఖ్యలకు కట్టుబడి ఉన్నాం. నీకు నీతి నిజాయితీ ఉంటే ఇప్పటికైనా గంగరేగు చెట్టు వద్దకు బహిరంగ చర్చకు రావాలి' అని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాంసాగర్ సర్పంచ్ తాడూరి రవీందర్, కే పి ఎస్ జిల్లా అధ్యక్షులు బక్కె ల్లి బాలకిషన్, జిల్లా కమిటీ సభ్యులు బద్దిపడగా కిష్టారెడ్డి, నాయకులు తేలు ఇస్తారి, తాడూరి మల్లేశం, మేకల కృపాకర్, సార్ల యాదయ్య, నీల బిక్షపతి, కర్రోళ్ల ఎల్లయ్య, తాడూరి ఆనందం పాల్గొన్నారు.

పల్లా రాజేశ్వర్ రెడ్డిని కలిసిన నాయకులు



నవతెలంగాణ-కొమురవెల్లి

మండలంలోని పలు గ్రామాల బి.ఆర్.ఎస్ పార్టీ ప్రజాపదినిధులు, నాయకులు, రైతు బంధు సమితి రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డిని గురువారం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. పల్లా రాజేశ్వర్ రెడ్డి జనగామ నియోజకవర్గ అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ అధిక సంఖ్యలో నాయకులు ప్రజాప్రతినిధులు కలవడం మండలంలో చర్చనీయాంశంగా మారింది. ఇప్పటికే మండలంలో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి, అభ్యర్థిత్వలను బలపరుస్తూ మూడు వర్గాలుగా ఎవరి వర్గీయులను వారు కలుస్తుండడంతో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులు వర్గాలుగా విడిపోయారని గ్రామాలలో చర్చ సాగుతోంది. పల్లాను కలిసిన వారిలో సర్పంచుల ఫోరం అధ్యక్షులు సద్ది కృష్టారెడ్డి, తపస్ పల్లి మాజీ సర్పంచ్ నాగమల్ల బిక్షపతి, పీఏసీఎస్ మాజీ డైరెక్టర్ నాగమల్ల సత్యం, ఐనాపూర్ ఉపసర్పంచ్ కృష్టా లావణ్య, కొమురవెల్లి సర్పంచ్ భర్త సార్ల కిష్టయ్య, మాజీ సర్పంచ్ గొల్లపల్లి కిష్టయ్య, దేవస్థానం మాజి డైరెక్టర్ ముత్యం నరసింహులు గౌడ్, ఉపసర్పంచ్ కొండా శ్రీధర్, బిఆర్ఎస్ నాయకులు సార్ల సురేష్ గౌరాయపల్లి ఉప సర్పంచ్ ఎం డి షాదుల్లా నాయకులు బోచ్చు మహేష్ యాదవ్ , శ్రీకాంత్, ప్రభాకర్, వెంకటేష్, రసులాబద్ బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పచ్చిమడల్ల కనకయ్య, భూపతి, తదితరులు ఉన్నారు

కార్మికుడి కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ



నవతెలంగాణ-దౌల్తాబాద్

సోరియాసిస్ వ్యాధితో బాధపడుతూ తాపీ కార్మికుడు మృతి చెందిన సంఘటన మండల కేంద్రమైన దౌల్తాబాద్‌లో శుక్రవారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి పట్టణానికి చెందిన గొల్ల లింగం 35 గత కొంతకాలంగా సోరియాసిస్ వ్యాధితో బాధపడుతూ మృతి చెందాడు మృతుడు గతంలో గల్ఫ్ దేశాలకు వలస వెళ్లి గత నాలుగు సంవత్సరాల క్రితం సదేశానికి తిరిగి వచ్చాడు వచ్చిన కొంతకాలానికి ఈ వ్యాధి సోకడంతో తనకున్న ఆస్తులను పూర్తిగా అమ్ముకోవడం జరిగింది. లింగం కష్టం పై అమ్మ భార్యాపిల్లలు ఆధారపడి జీవిస్తున్నారు. తాపీ కార్మికుడు మృతి చెందిన విషయం తెలుసుకొని దుబ్బాక ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్ రావు హుటాహుటిన సంఘటన చేరుకొని బాధ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు పోతరాజు కిషన్ లోతుమట్ల సుచిత్ గౌడ్, తదితరులు ఉన్నారు

ఫాగింగ్ చేపట్టిన పంచాయతీ సిబ్బంది



నవతెలంగాణ-బెజ్జంకి

మండల కేంద్రంతో పాటు అయా గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా మారడంతో విస్తృతంగా దోమల వ్యాప్తి చెందడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.దోమల వల్ల ప్రజలెదుర్కొంటున్న ఇబ్బందులపై సెప్టెంబర్ 4,2023న నవతెలంగాణ దినపత్రిక 'బాబోయ్ దోమలు' కథనాన్ని ప్రచురించింది. కథనానికి స్పందించిన పంచాయితీ కార్యదర్శి ప్రనీత్ రెడ్డి మండల కేంద్రంతో పాటు ఎల్లంపల్లి,పాపన్నపల్లి,ఆదర్శ విద్యాలయం విదులల్లో దోమల నివారణకు ఫాగింగ్ చేపట్టారు.పంచాయితీ సిబ్బంది కొరేవు శివ,కోట వినోద్ ఫాగింగ్ నిర్వహణలో ప్రత్యేక విధులు నిర్వర్తించారు. దోమల నివారణకు కృషి చేసిన సర్పంచ్ ద్యావనపల్లి మంజుల,పంచాయతీ కార్యదర్శి ప్రనీత్ రెడ్డికి ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతూ వారంలో మూడు రోజులు ఫాగింగ్ చేపట్టాలని ప్రజలు విజ్ఞప్తి చేశారు. మండల పరిధిలోని గూడెం గ్రామంలోని దోమల నివారణకు పవనపుత్ర అసోషియషన్ అధ్వర్యంలో ఫాగింగ్ చేపట్టారు.ప్రజాప్రతినిధులు,సంబంధిత అధికారులు పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని యువజన సంఘం సభ్యులు విజ్ఞప్తి చేశారు.

పోగొట్టుకున్న మొబైల్ సిఈఐఆర్ టెక్నాలజీతో స్వాధీనం



నవతెలంగాణ-రాయపోల్

పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌ను సీఈఐఆర్ టెక్నాలజీతో స్వాధీనం చేసుకుని తిరిగి బాధితుడికి అప్పగించడం జరిగిందని తొగుట సిఐ కమలాకర్ పేర్కొన్నారు. గురువారం బేగంపేట పోలీస్ స్టేషన్‌లో బాధితుడికి మొబైల్‌ఫోన్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బేగంపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎల్కల్ గ్రామానికి చెందిన రొయ్యల శ్రీకాంత్ తన ఫోన్‌ను పోగొట్టుకున్నాడు. కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన సీఈఐఆర్ అనే వెబ్సైట్లో ఫోన్ ఐఎంఈఐ నెంబర్‌ను ఎంటర్ చేసి, బ్లాక్ చేశాడు. వెంటనే ఫోన్ దొరికిన వ్యక్తి దానిలో సిమ్ కార్డు వేసుకోవడంతో, ఈ వెబ్సైట్ ద్వారా అతని వివరాలతో కూడిన సమాచారం రాగానే ఫోన్ దొరికిన వ్యక్తి నుంచి ఫోన్ ను స్వాధీనం చేసుకుని, పోగొట్టుకున్న వ్యక్తికి ఫోన్ అందజేయడం జరిగిందన్నారు. ఎవరైనా ఫోన్ పోగొట్టుకున్నా, దొంగతనంగా ఎత్తుకొనిపోయినా, వారు వెంటనే కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన సీఈఐఆర్ (సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్)లో పూర్తి వివరాలు నమోదు చేసి పోగొట్టుకున్న ఫోన్‌ను నేరుగా బ్లాక్ చేయవచ్చని, తద్వారా కోల్పోయిన మొబైల్ ఫోన్ తిరిగి పొందే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ఈ పోర్టల్‌ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బేగంపేట ఎస్ఐ అరుణ్ కుమార్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రతిపక్షాలకు డిపాజిట్ గల్లంతు

- మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు శ్యామల మల్లేశం యాదవ్



నవతెలంగాణ-గజ్వేల్

వచ్చే ఎన్నికల్లో ప్రతిపక్షాలకు డిపాజిట్ గల్లంతవుతుందని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ ఐదో వార్డ్ కౌన్సిలర్ శ్యామల మల్లేశం యాదవ్ అన్నారు. బుధవారం వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ గజ్వేల్ నుంచే మూడోసారి పోటీ చేస్తున్నారని ప్రకటించడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ అన్ని రంగాల్లో అభివృద్ధిపరిచేందుకు కోట్లాది రూపాయల నిధులు మంజూరు చేసినట్లు వారు తెలిపారు. మున్సిపల్ పరిధిలోని చేస్తున్న అభివృద్ధికి ముఖ్యమంత్రి కేసీఆర్ కు ప్రజలు రుణపడి ఉంటారని వచ్చే ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపిస్తామన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న అభివృద్ధికి ప్రతిపక్షాలు సహకరించాలన్నారు. గతంలో గజ్వేల్ లో ఎలాంటి అభివృద్ధి జరగలేదని 2014, 2018 అసెంబ్లీ ఎన్నికల్లో రెండుసార్లు గజ్వేల్ నుండి పోటీ చేసి ముఖ్యమంత్రి అయ్యారని మూడోసారి కూడా గజ్వేల్ నుండి పోటీ చేస్తున్నారని వారు పేర్కొన్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ లో ప్రతి వార్డులో భారత రాష్ట్ర సమితి పార్టీకి మెజార్టీ తీసుకొస్తామన్నారు.

బాధిత కుటుంబానికి కత్తి కార్తీక పరామర్శ



నవతెలంగాణ-దుబ్బాక రూరల్

దుబ్బాక మండలం పెద్దగుండవెల్లి గ్రామానికి చెందిన బిట్ల పుత్రయ్య (50) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ తెలంగాణ కాంగ్రెస్ అధికార ప్రతినిధి, దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ నాయకురాలు కత్తి కార్తీక గురువారం మృతుడి కుటుంబ సభ్యులు కలిసి పరామర్శించారు. అనంతరం ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో కొత్త దేవి రెడ్డి దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్, గుడిసెల ఆమోస్, రెడ్డిబోయిన శ్రీనివాస్, బిట్ల భాస్కర్ "టిపిసిసి మాజీ ఆర్గనైజింగ్ సెక్రటరీ" కర్నల్ శ్రీనివాసరావు, మిద్దె భూపాల్ గౌడ్ (సిద్దిపేట జిల్లా సేవాదళ్ కార్యదర్శి), అశోక్ గౌడ్,శేఖరం,ఐరేని సాయి తేజ గౌడ్,మంచాల మల్లేశం (కాంగ్రెస్ సీనియర్ నాయకులు) తదితరులు పాల్గొన్నారు.

వివాహానికి హాజరైన ఎమ్మెల్సీ



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నాగులుగారి అన్న కూతురు వివాహానికి హాజరైన ఎమ్మెల్సీ యాదవ రెడ్డి కౌన్సిలర్ గోపాల్ రెడ్డి, డాక్టర్ పెంట చారి కొండపోచమ్మ డైరెక్టర్ నిమ్మ రమేష్, ఏఎంసీ డైరెక్టర్ శిలసారం ప్రవీణ్, సీనియర్ నాయకులు నక్క రేగొండ గౌడ్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు హాజరు కావడం జరిగింది.

ఇంద్రమ్మ తోబుట్టు



నవతెలంగాణ-దౌల్తాబాద్

మండలం అహ్మద్ నగర్ గ్రామంకు చెందిన షేక్ ఖలీద్ బేగం, షకీల్‌ల దంపతులకు ఆడబిడ్డ జన్మించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్, తెలంగాణ కాంగ్రెస్ అధికార ప్రతినిధి, దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ నాయకురాలు కత్తి కార్తిక గౌడ్ అక్కవారిని కలిసి ఇంద్రమ్మ తోబుట్టు కార్య క్రమంలో భాగంగా టీం కార్తిక ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆడబిడ్డకు బేబీ కిట్, బేబీ డ్రెస్, రూ.5000ల పోస్టల్ ఫిక్స్ డిపాజిట్ బాండ్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో "టిపిసిసి మాజీ ఆర్గనైజింగ్ సెక్రటరీ" కర్నల్ శ్రీనివాసరావు, మొహమ్మద్ షాదుల్లా, అఖిల్, షకీల్, ఆసిఫ్, జహీద్, బకర్ అలీ, జానీ మియా, జావీద్ అలీ,షేక్ బాబా, షేక్ అహ్మద్, పటాన్ అలీ, షేక్ జాకీర్, పటాన్ అమీర్ ఖాన్, ఖాదర్ బాబా, ఛాన్ పాష,షేక్ మస్తాన్, వీరగోని శ్రీనివాస్ గౌడ్, కోటి రాజు, కొత్త దేవి రెడ్డి (దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్), గుడిసెల ఆమోస్, రెడ్డిబోయిన శ్రీనివాస్, మిద్దె భూపాల్ గౌడ్ (సిద్దిపేట జిల్లా సేవాదళ్ కార్యదర్శి), అశోక్ గౌడ్, శేఖరం, ఐరేని సాయి తేజ గౌడ్, మంచాల మల్లేశం (కాంగ్రెస్ సీనియర్ నాయకులు) తదితరులు పాల్గొన్నారు.

మెరిడియన్‌లో అంగరంగ వైభవంగా కృష్ణాష్టమి వేడుకలు



నవతెలంగాణ-సిద్దిపేట

పట్టణంలోని మెరిడియన్ పాఠశాలలో శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకొని గురువారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. పాఠశాలలోని చిన్నారులు నల్లనయ్య , రాధ, గోపికల వేషధారణలో అందరిని అలరించారు. కృష్ణుని జన్మ వృత్తాంతాన్ని, కృష్ణుడి లీలల గురించి విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థులకు ఆట పాటలతో పాటు నృత్యాలు కూడా నిర్వహించారు. విద్యార్థుల కోలాటం, ప్రత్యేక వేషధారణతో పాఠశాల ప్రాంగణంలో సందడి నెలకొంది. నృత్య ప్రదర్శనలో ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్స్ రాజేందర్ రెడ్డి, సౌజన్యలు మాట్లాడుతూ సంస్కృతి, సంప్రదాయాలను ముందు తరాల వారికి తెలియజేసి, అందించాలనే దృక్పథంతో పాఠశాలలో ఇలాంటి వేడుకలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు దేవేందర్ రెడ్డి,రాజా వెంకట రెడ్డిలు, ప్రిన్సిపల్స్ రాజేందర్ రెడ్డి, సౌజన్యలు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి దేవిశెట్టి పరామర్శ



నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని లక్ష్మీపూర్ గ్రామ మాజీ ఉప సర్పంచ్ ముక్కిస వెంకట్ రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం విదితమే. గురువారం అఫ్కాబ్ మాజీ చైర్మన్ దేవిశెట్టి శ్రీనివాస్ రావు మృతుడు వెంకట్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. సర్పంచ్ ముక్కిస తిరుపతి రెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు దుంబాల రాజ మహేందర్ రెడ్డి,గ్రామస్తులు ఉన్నారు.

అనుమానస్పదంగా విద్యార్థి ఆత్మహత్య



నవతెలంగాణ -దౌల్తాబాద్

అనుమానాస్పదంగా విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని ఉప్పరపల్లి గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఆ గ్రామానికి చెందిన చిరుగు సతీష్ గౌడు(20) తన వ్యవసాయ క్షేత్రంలో తల్లిదండ్రులు ఎవరు లేని సమయంలో చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడు తండ్రి వెంకట్ గౌడ్ ఫిర్యాదు మేరకు స్థానిక పోలీసులు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన



నవతెలంగాణ-చేర్యాల

రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని చేర్యాల పట్టణం తో పాటు చేర్యాల మండలం చిట్యాల గ్రామంలోని పోలింగ్ కేంద్రాలను లా అండ్ ఆర్డర్ అడిషనల్ డీసీపీ మల్లారెడ్డి గురువారం పరిశీలించారు. అనంతరం చేర్యాల పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. ఎన్నికల నియమావళిని పాటిస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా, పోలీస్ బందోబస్తుతో పాటు భద్రత కు కావలసిన ఏర్పాట్లు చేయాలని మల్లారెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐ సత్యనారాయణ రెడ్డి, ఎస్ఐ భాస్కర్ రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మత్తడి దుంకిన రామసముద్రం

- అలుగు పారుతూ కనులవిందు చేస్తున్న దృశ్యం



నవతెలంగాణ-దుబ్బాక

దుబ్బాక పురపాలిక కేంద్రంలో గల రామసముద్రం చెరువు గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో మత్తడి దుంకుతుంది. మత్స్యకారులు చేపలు పట్టేందుకు వలలు ఏర్పాటు చేశారు. పట్టణ వాసులు ఈ ఆహ్లాదకర దృశ్యాన్ని చూసేందుకు రామసముద్రం చెరువు వద్దకు వస్తున్నారు. దుబ్బాక నుంచి హబ్సిపూర్ వెళ్లే ప్రధాన దారిపై నుంచి మోకాలి ఎత్తువరకు నీళ్ల ప్రవహిస్తున్నాయి. దీంతో ద్విచక్ర వాహనదారులకు తిప్పలు తప్పడం లేదు. నిత్యం వందల సంఖ్యలో దుబ్బాక- సిద్దిపేట వెళ్లే వాహనాలకు ఇబ్బందులు కలుగుతున్న నేపథ్యంలో కల్వర్టు, ఇతర శాశ్వత పరిష్కారం చూపాలని ఆ దిశగా మున్సిపల్ కౌన్సిల్ పాలకులు, అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని పట్టణ వాసులు కోరుతున్నారు.

పుస్తెమట్టెల పంపిణీ



నవతెలంగాణ-తోగుట

ఉప్పల ఫౌండేషన్ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ ఆధ్వర్యంలో చేపడుతున్న సామాజిక కార్యక్రమాలు ప్రశంసనీయమని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని వెంకట్రావుపేటకు చెందిన నిరుపేద మహిళ వడ్డె రాజేశ్వరి కుమార్తె అఖిల వివాహానికి పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ సహకారంతో పుస్తెమట్టెలు, ఆర్థిక సహాయం అందించారు. సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఉప్పల శ్రీనివాస్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు కంకణాల నర్సింహులు, రైతుబంధు అధ్యక్షులు బండారు స్వామిగౌడ్, యూత్ అధ్యక్షులు ఎంగలి రాజు, నాయకులు సిరిసిల్లా రాజేశ్, సుతారి రాంబాబు, వడ్డె నర్సింహులు, నందు, కర్ణాకర్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పుస్తె మట్టెలు అందజేసిన వైస్ ఎంపీపీ



నవతెలంగాణ- తొగుట.

తొగుట మండలం తుక్కాపూర్ గ్రామానికి చెందిన పిట్టల కనకవ్వ నంజీవుల కుమార్తె వివాహానికి తొగుట వైస్ ఎంపీపీ బాసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి సహకారంతో పుస్తె మట్టెలను పంపిణీ చేయడం జరిగిందని తొగుట మార్కెట్ కమిటీ చైర్మన్ దోమల కొమురయ్య తెలిపారు. ఇలాంటి మంచి కార్యక్రమానికి ముందుకు వచ్చిన శ్రీకాంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు స్వామి, కర్ణాకర్ వెంకట్. జర్నలిస్ట్ లింగాల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

వార్డు సభ్యునికి మాతృ వియోగం

నవతెలంగాణ-చేర్యాల: చేర్యాల మండలం ఆకునూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, గ్రామ వార్డు సభ్యుడు ఎండీ. అహ్మాద్ తల్లి ఫర్ దాన బేగం (70) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆది శ్రీనివాస్, గ్రామ ఎంపీటీసీ సుంకరి శ్రీధర్ గౌడ్ మృతదేహానికి పూల మాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ డైరెక్టర్ కొమ్ము రవి, సీనియర్ నాయకులు ముస్త్యాల యాదగిరి, కాటం శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షులు కృష్ణమూర్తి, యూత్ కాంగ్రెస్ నాయకులు భూమని బాలరాజ్, మల్లేశం, బంగ్ల రాజుపాల్గొన్నారు.

బహదూర్ అలీ మృతి



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ పట్టణానికి చెందిన రిటైర్డ్ రెవెన్యూ ఉద్యోగి మహమ్మద్ బహదూర్ అలీ(84) గురువారం మధ్యాహ్నం మృతి చెందారు. పూర్వీకులు రాసిన కొంకిని భాషలో ఉన్న రెవెన్యూ రికార్డులన్నింటిని చదివి తెలుగు లోకి అనువదించిన ఘనత బహదూర్ అలీకి ఉన్నది. ఆయన పదవీ విరవ ణ అనంతరం కూడా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన రెవెన్యూ అధికారులు రికార్డులను ట్రాన్స్‌లేట్ చేసేందుకు.. ఆయన సేవలను విని యోగించారు. కాగా బద్దాది ది మసీద్ ఈద్గాలో ఆయన అంత్యక్రి యలను నిర్వహించారు. కాగా బహదూర్ అలీ మృతి చెందడం తీరని లోటు అని టీఎన్జీవోస్ మాజీ అధ్యక్షులు గడ్డం కృష్ణ, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు గడ్డం జనార్ధన్ అన్నారు.

జాయ్ ఇంటర్నేషనల్ స్కూల్‌పై గుర్తు తెలియని వ్యక్తుల దాడి



నవతెలంగాణ-ఐడిఏబొల్లారం

బొల్లారం మున్సిపల్ పరిధి లోని జాయ్ ఇంటర్నేషనల్ స్కూల్ పై కొందరు గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేశారు. గురువారం పది గంటల సమయంలో అక్రమంగా స్కూల్ లోనికి ప్రవేశించి ఫర్నీచర్‌ను ధ్వంసం చేశారు. గతంలో కూడా కొంత మంది వ్యక్తులు తమను బెది రించారని, స్కూల్‌కి భద్రత కల్పించాలని స్కూల్ ప్రిన్సిపాల్ స్మిత భోగరాజు బొల్లారం పోలీసులకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



నవతెలంగాణ-మునిపల్లి

శ్రీ కృష్ణ జన్మాష్టమి సందర్భంగా మండలం లోని కంకొలే శ్రీ వీరభద్ర విద్యాలయంలో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో విద్యా ర్థులు శ్రీకృష్ణుడిగా, విద్యార్థినులు గోపికలుగా దుస్తులు ధరించి ఉట్టి కొట్టా రు. ఈ వేడుకల్లో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, అధ్యాపకులు ప్రజలు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



గుమ్మడిదల : శ్రీవివేకానంద స్మార్ట్ కిడ్స్ ప్రయివేటు పాఠశాల గుమ్మడిదల వారి ఆధ్వ ర్యంలో గురువారం వైభవంగా కృష్ణాష్టమి వేడుకలను నిర్వహించారు. స్మార్ట్ కిడ్స్ విద్యార్థులు శ్రీకృష్ణ, సత్యభామ వేషధారణలు ధరించి.. బుడిబుడి అడు గులతో వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ చిమ్ముల జైపాల్ రెడ్డి, ప్రిన్సిపల్ లత రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

గ్యాస్ వినియోగంపై ప్రజలకు అవగాహన



నవతెలంగాణ-న్యాల్‌కల్

న్యాల్‌కల్ గ్యాస్ ఆఫీస్ ఎదుట శ్రీ గురు ఇండియన్ గ్యాస్ ఆధ్వర్యంలో వినియోగదారులకు గ్యాస్ వినియో గంపై, వాడకంపై తగు జాగ్రత్తలు తెలిపారు. రెగ్యులేటర్, గ్యాస్ వాడే విధానంపై ఇండియన్ గ్యాస్ ప్రొఫెసర్ కొత్తపల్లి భాస్కర్‌రెడ్డి పలు సూచనలు చేశారు. పైపు లీకేజ్ కాకుండా చూసుకోవాలని జాగ్రత్తలు చెప్పారు. ఈ కార్యక్రమంలో న్యాల్ కల్ సొసైటీ చైర్మెన్ సిద్ధి లింగయ్య స్వామి, ఇండియన్ గ్యాస్ సిబ్బంది రాజు, గ్రామస్తులు బసవరాజ్ ఉన్నారు.

ఇసోజిపేటలో దోమల మందు పిచికారి



నవతెలంగాణ-పుల్కల్

వర్షా కాలాన్ని దృష్టిలో పెట్టుకొని మండల పరిధిలోని ఇసోజిపేట గ్రామంలో అధికారులు గురువారం దోమల మందును పిచికారి చేయిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నీటి నిల్వ ఉండడంతో దోమలు ప్రబలే అవకాశ మున్నదని.. ఈ మందు పిచికారీతో దోమలు పెరగవన్నారు. దోమలతో డెంగ్యూ, మలేరియా లాంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నదని కాబట్టి.. ప్రతీ ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వారానికి ఒకసారి మురికి కాలువలను శుభ్రం చేయాలని గ్రామ సర్పంచుకు అధికా రులు సూచించారు. గ్రామాభివృద్ధి పట్ల నిర్లక్ష్యం వహిస్తే అట్టి సర్పంచ్ పై, గ్రామ కార్యదర్శి పై కూడా తగు చర్యలు తీసుకుంటామన్నారు.

డ్రైవింగ్ లైసెన్స్ పత్రాలు అందజేత



నవతెలంగాణ-రాయికోడ్

మండల కేంద్రమైన రాయికోడ్‌లో గురువారం బీఆర్ఎస్ మండలాధ్యక్షులు భాస్వరాజ్ పాటిల్ యువకులకు డ్రైవింగ్ లైసెన్స్ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువకులు ప్రతి ఒక్కరూ లైసెన్స్ కలిగివుండాలన్నారు. ఆందోల్ స్థానిక ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని లైసెన్సులు ఇప్పించారన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షులు బసవరాజు పటేల్, ఆత్మ కమిటీ చైర్మెన్ విట్టల్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

రాజకీయంగా ముదిరాజులను గుర్తించాలి



నవతెలంగాణ-వట్‌పల్లి

రాష్ట్రవ్యాప్తంగా ముదిరాజుల ఓటు బ్యాంకు 56 లక్షల పైచిలుకు ఉన్నప్పటికీ.. 119 నియోజకవర్గాల్లో ఒక్క సీటు కూడా కేటాయించకపోవడం దారుణమని.. ముదిరాజ్‌లను రాజకీయంగా గుర్తించాలని రాష్ట్ర ముదిరాజ్ నాయకులు నారాయణ డిమాండ్ చేశారు. రాజకీయ ఓటు బ్యాంకుగా ముదిరాజ్ కులాస్తులను వినియోగించుకొని.. రాజకీ యంగా అణగదొక్కే కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. కొరవి కృష్ణ స్వామి ముదిరాజ్ 131 జయంతిని పురస్క రించుకొని మండల కేంద్రమైన వట్‌పల్లి చౌరస్తాలో ముది రాజ్ సంఘం ఆధ్వర్యంలో నారాయణ ముదిరాజ్ జెండాను గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ 115 నియోజకవర్గాల్లో ఒక్కరికి కూడా ముదిరాజులకు టికెట్లు కేటాయించకపోవడం దారు ణమన్నారు. రెడ్డి, వెలమలు 10శాతం మించకున్నా 50, 20 సీట్లు కేటాయించి.. 54శాతం ఉన్న ముదిరాజ్ బీసీలకు ఒక్క సీటు కూడా కేటాయించకపోవడం రాజకీయ కుట్ర తప్ప వేరొకటి కాదన్నారు. ముదిరాజులను రాజకీయంగా గుర్తించిన పార్టీలకే తమ మద్దతు ఉంటుం దన్నారు. కొరివి కృష్ణ స్వామి ఆశయ సాధన కోసం ఆయని చ్చిన 'కులం కోసం పోరాడు.. హక్కుల సాధన కోసం ము ందడుగు వేయు' నినాదంతో ముందుకు సాగుతామన్నారు. అంతకుముందు రాజనర్సింహ వ్యవసాయ మార్కెట్ నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ముదిరాజ్ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల చెందిన ముదిరాజ్ సంఘం అధ్యక్షులు, బాగయ్య, సత్యం, వెంకటేశం, నారాయణ, యాదగిరితదితరులు పాల్గొన్నారు.

పెట్టుబడిదారులకు కొమ్ముకాస్తున్న కేంద్ర ప్రభుత్వం



నవతెలంగాణ- సదాశివపేట

కేంద్ర ప్రభుత్వం నిత్యావసర ధరలను విపరీతంగా పెంచుతూ సామాన్యుల నడ్డీ విరుస్తూ.. పెట్టుబడిదారులకు కొమ్ముకాస్తున్నదని సీపీఐ(ఎం) సదాశివపేట ఏరియా కార్యదర్శి వి.ప్రవీణ్‌కుమార్ ఆరోపించారు. పార్టీ కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా గురువారం సదాశివపేటలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర ప్లకార్డ్స్ పట్టుకొని నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వి.ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. కార్పొరేట్ల లాభాల కోసమే కేంద్ర ప్రభుత్వం పనిచేస్తున్నదన్నారు. బీజేపీ హయాంలో పెట్టుబడిదారులు బడా పెట్టుబడుదారులుగా ఎదుగుతున్నారన్నారు. దేశంలో విపరీతంగా నిత్యవసర సరుకులు ధరలు పెరుగుతున్న కేంద్ర ప్రభుత్వం.. దాని గురించి అసలు పట్టించుకోవడం లేదన్నారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని హామీ ఇచ్చి.. ఉన్న ఉద్యోగాలను ఊడబీకిస్తున్నారని ఎద్దేవా చేశా రు. దేశంలో కుల, మత ఘర్షణలు లేపి ప్రజలను సమ స్యల నుండి పక్కదారి పట్టించడానికి బీజేపీ ప్రభుత్వం ప్ర యత్నం చేస్తున్నదన్నారు. ప్రపంచంలో 117 దేశాల్లో అత్యంత నిరుపేద దేశంగా 107 స్థానంలో మన దేశం ఉం దన్నారు. ఇప్పటికైనా తక్షణమే పేద ప్రజల సంక్షేమం కోసం పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో సీపీఐ(ఎం) సదాశివ పేట ఏరియా కమిటీ సభ్యులు భూషణం, అనిల్, నాయక ులు అశోక్, మల్లేశం, శ్రీనివాస్, మోహన్, తిరుపతి, దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

నైపుణ్య శిక్షణా సర్టిఫికేట్లు అందజేత



నవతెలంగాణ-జహీరాబాద్

వికాస్ సంస్థ ఆధ్వర్యంలో నైపుణ్యాభివృద్ధి శిక్షణ పొందిన విద్యార్థులకు జహీరాబాద్‌లోని పద్మశాలి భవన్‌లో గురువారం సర్టిఫికే ట్లను అందజేశారు. ఈ కార్యక్రమానికి సంస్థ అధ్యక్షులు, బీఎంఎస్ జాతీయ నాయకులు కొత్తకాపు లక్ష్మారెడ్డి అధ్యక్షత వహించగా.. ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ ప్రొడక్టివిటీ కౌన్సిల్ గౌరవ కార్యదర్శి సుర రాజగోపాల్‌రెడ్డి, చెన్నై నుంచి విచ్చేసిన పబ్లిక్ రిలేషన్స్ మేనే జర్ వెంకట రమణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకట రమణా రెడ్డి మాట్లాడుతూ.. నవరత్న కంపెనీ లిగ్నైట్ ఉత్పత్తితో పాటు దేశం కోసం విద్యుత్తును కూడా ఉత్పత్తి చేస్తున్నదన్నారు. నిధులతో నైపణ్యాభివృద్ధి తో పా టు అనేక ఇతర సామాజికాభివృద్ధి కార్యక్రమాలను చేపడు తున్నదన్నారు. జహీరాబాద్ ప్రాంత యువతీ యువకుల నైపుణ్యతను పెంచడానికి వికాస్ సంస్థ ద్వారా లక్ష్మారెడ్డి చేస్తున్న కృషి ఎంతో అభినందనీయమన్నారు. రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. దేశ స్థాయిలో కార్మికులకు సేవలంది స్తూ లక్ష్మారెడ్డి జహీరాబాద్ మీద ఉన్న అభిమానంతో స్థానిక యువతీయువకుల నైపుణ్యాభివృద్ధి కోసం సేవలందించడం ఎంతో గొప్ప విషయమన్నారు. ఏపీపీసీ డైరెక్టర్ జనరల్ రఘు మాట్లాడుతూ.. ఇటువంటి కార్యక్రమాలకు సహాయ సహకారాలు అందించడంలో ఏపీపీసీ ఎల్లప్పుడూ ముం దుంటుందన్నారు. శిక్షణ పొందిన విద్యార్తులందరికీ సర్టిఫి కెట్లను అతిథులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సం ఘం ప్రధాన కార్యదర్శి కె.మనోహర్, వికాస్ కర్యకారినీ సభ్యులు సురేందర్‌రెడ్డి, యువ నాయకులు, రామ చంద్రారెడ్డి, మాణిక్ ప్రభు హైస్కూల్ ట్రస్ట్ కార్యదర్శి కె.సుభాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మేడికుంద రోడ్డుకు మహర్దశ





నవతెలంగాణ-వట్‌పల్లి

మండలంలోని మేడ్కుంద, మంచిర్యాల తాండాల బీటీరోడ్డుకు రూ.3.39 కోట్ల నిధులను కేటాయి ంచడానికి కృషి చేసిన అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్‌కు ఎంపీపీ పత్రి కృష్ణవేణి నరసింహు లు, మంచిర్యాల తండా సర్పంచ్ దీప్లా నాయక్ కృతజ్ఞతలు తెలిపారు. 20 ఏండ్ల క్రితం కంకర వేసి.. బీటీ పనులు చేపట్టకపోవడంతో ఏండ్లుగా వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. మేడికుంద తాండాకు అత్యవసర సమయంలో అంబులెన్స్ కూడా పోలేని దుస్థితి ఉన్నది. రోగులను, గర్భిణులను మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న వట్‌పల్లి కేంద్రానికి తరలిం చేందుకు ఎన్నో కష్టాలు పడేవా రు. అయితే మూడు నెలల క్రితం మంచిర్యాల తాండాలో పంచా యతీ భవన నిర్మాణానికి శంకు స్థాపన చేపట్టేం దుకు వచ్చిన ఎమ్మెల్యేకు.. తాండా వాసులు రోడ్డు గురించి మొరపెట్టుకున్నారు. దీంతో నాడు హామీ ఇచ్చి.. నిధుల మంజూరీకి కృషి చేశారు. ఏండ్ల నుంచి ప్రజ లు పడుతున్న ఇబ్బందులకు ఇక తెరపడిందని.. ఇందుకు కృషి చేసిన ఎమ్మెల్యేకు ఎంపీపీ పత్రి కృష్ణవేణి నరసిం హులు, మంచిర్యాల తండా సర్పంచ్ దీప్లా నాయక్‌లు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.



నిరుపేదలకు అండగా ప్రభుత్వం

నవతెలంగాణ-జహీరాబాద్

నిరుపేదలకు ఎల్లవేళలా తమ ప్రభుత్వం అండగా ఉంటుందని టీఎస్ఐడీసీ చైర్మెన్ మహమ్మద్ తన్వీర్ అన్నారు. జహీరాబాద్ నియోజకవర్గంలోని కోహిర్ మండల మని యార్పల్లి గ్రామానికి చెందిన ముల్ల అక్బర్ అనా రోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రి ఖర్చుల కోసం ముఖ్యమంత్రి సహాయక నిధికి దరఖాస్తు చేసుకున్నారు. దీంతో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రూ.55 వేల మంజూరీ కాగా.. సంబంధిత చెక్కును వారి కుటుంబ సభ్యులకు తన్వీర్ గురువారం అందించారు. ఈ సందర్భంగా అక్బర్ కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసి హన్నాన్ జావిద్ తదితరులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబాలకు బీఆర్ఎస్ నేతల సాయం

నవతెలంగాణ-జిన్నారం

మండల పరిధిలోని పారిశ్రామిక ప్రాంతమైన ఖాజిపల్లి గ్రామంలో ఇటీవల మరణించిన రమేష్, రామచంద్రయ్య, కుటుంబాలకు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి సోదరుడు గూడెం మధు సూదన్‌రెడ్డి, ఎమ్మెల్యే తనయుడు విక్రమ్‌రెడ్డిలు ఒక్కో కుటుంబానికి రూ.10,000 చొప్పున ఆర్థిక సాయం అందించినట్లు స్థానిక నేతలు తెలిపారు. బాధిత కుటుంబీకులు, స్థానిక నేతలు వారికి కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక బీఆర్ఎస్ నేతలు షాగ అశోక్ బృందం తదితరులు పాల్గొన్నారు.



అధికారం కోసం కులాల మధ్య చిచ్చు

నవతెలంగాణ-పటాన్‌చెరు

యువత, కులాల మధ్య చిచ్చురేపి మరోసారి అధికార దాహం తీర్చుకోవాలని ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి చూస్తున్నారని పటాన్‌చెరు మాజీ జెడ్పీటీసీ, బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడీల శ్రీకాంత్ గౌడ్ ఎద్దేవ చేశారు. మండలంలోని ఇస్నాపూర్ లో గల తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ.. పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి రాజకీయంగా పబ్బం గడుపుకునే విషయంలో ఉన్న శ్రద్ధ.. ప్రమాదవశాత్తు మరణించిన కుటుంబాలను పరామర్శించడంలో లేకపోవడం దారుణమన్నారు. కుల రాజకీయాల్లో కీలు బొమ్మగా మారి ఆత్మహత్యా ప్రయత్నం చేసిన భాస్కర్ కుటుంబ పరిస్థితిని ఎమ్మెల్యే గానీ.. వారి నాయకులు గాని చూశారా అని ప్రశ్నించారు. ఇప్పుడు రాజకీయ పదం కోసమే మెరుగైన వైద్యం అందించాలంటూ ముసలి కన్నీరు ఖర్చుతున్నారని ఆరోపించారు. నియోజకవర్గంలో ప్రశాంతంగా ఉన్న వాతావరణాన్ని సొంత రాజకీయ లబ్ధి కోసం.. అమాయకపు యువతను, ప్రజలను కీలుబొమ్మలుగా వాడుకోవద్దని.. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలకు తెరలేపే ప్రయత్నం చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దేవేందర్ గౌడ్, జిల్లా కార్యదర్శి బైండ్ల కుమార్, మండల అధ్యక్షుడు కావలి వీరేశం, పట్టణ అధ్యక్షుడు నాగరాజు యాదవ్, భారతి నగర్ డివిజన్ అధ్యక్షుడు మన్నె శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.